ప్రజాశక్తి

ఆదివారం 26 మే 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





విజయవాడలో స్తంభించిన పారిశుధ్యం



పేరుకుపోయిన చెత్త

- సమ్మెలో ఆటో డ్రైవర్లు
- నిలిచిపోయిన 225 క్లాప్ ఆటోలు
- చెత్త తరలింపునకు కార్మికుల అవస్థలు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణ జఠిలంగా మారింది. పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నా ఎన్నికల కోడ్ పేరుతో విఎంసి పాలకవర్గం, అధికారులు చోద్యం చూస్తున్నారు. విజయవాడ నగర వ్యాప్తంగా 225 మంది క్లాప్ ఆటో డ్రైవర్లు సమ్మెలోకి వెళ్లారు. క్లాప్ ఆటో డ్రైవర్లతో చేసుకున్న ఒప్పందం మేరకు వారి వేతనాలు పెంచకపోగా ఇచ్చే అరకొర వేతనాలు కూడా సదరు కాంట్రాక్టర్ ఇవ్వకపోవడంతో కుటుంబాలు గడవక, విసిగి వేసారిన క్లాప్ ఆటో డ్రైవర్లందరూ మూకుమ్మడిగా ఈ నెల 16 నుంచి సమ్మెలో ఉన్నారు. చెత్త తరలింపుకు వినియోగించే క్లాప్ ఆటోలు నగర వ్యాప్తంగా ఆగిపోవడంతో ఉన్న అరకొర విఎంసి వాహనాలతో చెత్త తరలింపు సాధ్యం కావడం లేదు. గత పది రోజుల నుంచి నగర వ్యాప్తంగా గుట్టలు గుట్టలుగా చెత్త నిలిచిపోతోంది. దీంతో నగరపాలక సంస్థలోని ప్రజారోగ్య విభాగం అధికారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శనివారం కురిసిన వర్షంతోకార్మికులకు చెత్త తరలింపు సాధ్యం కాక వారి అవస్థలు వర్ణనాతీతంగా తయారైంది.

విజయవాడలోని 64 శానిటేషన్ డివిజన్ల పరిధిలో రోజుకు 600 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంటుంది. ఆయా డివిజన్ల పరిధిలో ఉత్పత్తి అయిన చెత్తనంతటినీ సింగ్‌నగర్ ఎక్సెల్‌ప్లాంట్‌కు, ఆటోనగర్‌లోని చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు 225 సిఎన్‌జి గ్యాస్ ఆటోల ద్వారా తరలిస్తారు. అక్కడ నుంచి గుంటూరు జిల్లా నాయుడుపేట వద్ద ఉన్న జిందాల్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌కు విఎంసికి చెందిన టెన్ టైర్ల లారీల ద్వారా తరలిస్తున్నారు. క్లాప్ ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్స్‌ను సదరు కాంట్రాక్ట్ సంస్థ అయిన 'స్వయంభూ'కు చెందిన కాంట్రాక్టర్ పరిష్కరించకుండా తీవ్ర కాలయాపన చేస్తున్నాడు. గత సమ్మె కాలంలో క్లాప్ ఆటో డ్రైవర్లతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఇఎస్ఐ, పిఎఫ్ పోను నెలకు రూ.15 వేలు వేతనం సదరు కాంట్రాక్టర్ చెల్లించాల్సి ఉంది. వీటి చెల్లింపు (మిగతా 2లో)

గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష ప్రశాంతం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్, కలెక్టరేట్ (కృష్ణా): ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) ఆధ్వర్యంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉద్యోగాలకు శనివారం నిర్వహించిన పరీక్ష కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ప్రశాంతంగా జరిగింది. ఎన్‌టిఆర్ జిల్లాలో గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్షకు 1460 మంది అభ్యర్థులకు 888 మంది పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించినట్లు చెప్పారు. కృష్ణాజిల్లాలో మొత్తం ఎనిమిది కేంద్రాల్లో పరీక్ష నిర్వహించగా 2,370 మందికి 1,434 మంది పరీక్షకు హాజరయ్యారనిజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. 936 మంది గైర్హాజరయ్యారని చెప్పారు.

మేథో వికాసానికి శిక్షణా శిబిరాలు దోహదం : కలెక్టర్

వార్త 2లో



బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ డిల్లీరావు

నానాటికీ తీసికట్టు !



ఈ ఏడాది చెరకు సాగులో కొనసాగిన క్షీణత

కృష్ణాలో సాగు విస్తీర్ణం 7,600 ఎకరాలు మాత్రమే

ఫ్యాక్టరీ మనుగడపైనా సందేహాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

చెరకు సాగు నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ఈ ఏడాది సాగు విస్తీర్ణం గతంలో ఎన్నడూ లేనంతగా తగ్గిపోయింది. సాగయిన చెరకు పంట చక్కెర కర్మాగారం క్రషింగ్‌కు చాలని పరిస్థితి నెలకొంది. జిల్లాలో మిగిలిన ఒక్క చక్కెర ఫ్యాక్టరీ మనుగడపైన సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

2004-05 సీజన్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లాలో అత్యధికంగా 35 వేల ఎకరాల్లో సాగయింది. తర్వాత కాలంలో పెరిగిన పెట్టుబడి వ్యయానికి అనుగుణంగా పంటకు ధర రాకపోవడంతో చెరకు సాగు గిట్టుబాటవ్వని పరిస్థితి నెలకొంది. దీంతో క్రమంగా చెరకు సాగు క్షీణత మొదలైంది. గత మూడు సీజన్‌లలో మరింతగా దిగజారుతూ వస్తోంది. 2021-22 సీజన్‌లో 12,650 ఎకరాల్లో పంట సాగవ్వగా ఉయ్యూరు ఫ్యాక్టరీలో 4 లక్షల 68 వేల టన్నుల చెరకు గానుగాడారు. 2022-23 సీజన్‌లో 11,625 ఎకరాల్లో సాగవ్వగా 4 లక్షల 36 వేల టన్నులు ఫ్యాక్టరీ గానుగాడింది. 2023-24 ఈ సీజన్‌కు సంబంధించి కేవలం 7,600 ఎకరాలకు పరిమితమైంది. గత ఏడాదితో పోల్చుకుంటే పంట విస్తీర్ణం 4,025 ఎకరాల్లో సాగు తగ్గిపోయింది. 2024-25 సీజన్‌లో కేవలం 2 లక్షల 75వేల టన్నులు మాత్రమే చెరకు గానుగకు ఫ్యాక్టరీకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాదితో పోల్చితే వచ్చే సీజన్‌లో ఉత్పత్తి ఏకంగా 1 లక్ష 61 వేల టన్నులు తగ్గిపోతోంది.

ఫ్యాక్టరీ మనుగడుపైనా సందేహాలు

చక్కెర ఫ్యాక్టరీ కనీస నిర్వహణకు 135 రోజులు గానుగాడాలి. ఉయ్యూరు చక్కెర కర్మాగారం సామర్థ్యానికి అనుగుణంగా క్రషింగ్ జరగడానికి సగటున రోజుకు 6 వేల టన్నుల చొప్పున సీజన్ మొత్తానికి 8 లక్షల 10 వేల టన్నులు చెరకు అవసరం ఉంటుంది. రెండేళ్లుగా సగం సామర్థ్యంతోనే పనిచేస్తోంది. ఈ ఏడాది చెరకు ఉత్పత్తి మూడో వంతుకు పడిపోతోందని అంఛనా వేస్తున్నారు. చెరకు (మిగతా 2లో)

జోరున వర్షం... రోడ్లు జలమయం

- విజయవాడలో అత్యధిక వర్షపాతం నమోదు
- లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీరు

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా శనివారం జోరున వర్షం కురిసింది. జిల్లాలో 268.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా ఉదయం 8.30 నుంచి రాత్రి 7 గంటల వరకు అడపాదడపా వర్షం కురుస్తూనే ఉంది. విజయవాడలో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జోరున వర్షం కురిసింది. దీంతో పలు లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచింది. నిలిచిన నీటిని మోటార్ల ద్వారా బయటకు పంపించాల్సిన నగరపాలక సంస్థ అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోనందున నగర వాసులకు తిప్పలు తప్పలేదు. వాతావరణం చల్లబడి ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయేంత వరకు ఆకాశం మేఘావృతమై ఉంది. వర్షం ప్రభావంతో స్థానిక పిఎన్ బస్‌స్టేషన్ సమీప రైల్వే అండర్ బ్రిడ్జి కింద, అలాగే కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్ రైల్వే లోబ్రిడ్జి, విఎంసి సమీప పొట్టి శ్రీరాములు విగ్రహం ఫ్లైఓవర్ వద్ద నీరు నిలిచిపోయింది. హౌసింగ్ బోర్డు కాలనీ, కబేళా, విజయ డైరీ సెంటర్, చిట్టినగర్, మ్యాంగోమార్కెట్, సింగ్‌నగర్ వాంబేకాలనీ, కండ్రిక, ఆర్‌ఆర్‌పేట, బీసెంట్ రోడ్డు, గుణదల, క్రీస్తురాజపురం, పాలీక్లీనిక్ రోడ్డు, బెంజి సర్కిల్ నుంచి ఎన్‌టిఆర్ సర్కిల్, అక్కడి నుంచి ఆటోనగర్ రహదారికి ఇరువైపులా, ఎపిఐఐసి కాలనీ, రామలింగేశ్వర్‌నగర్, భ్రమరాంబపురం తదితర లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలబడటంతో పాటు డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో రహదారులపై నీరు పెద్ద ఎత్తున నిలబడింది. రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రహదారిపై, లోలెవల్‌లో నిలిచిన నీటిని మోటార్ ఇంజన్ల ద్వారా బయటకు తరలించే ప్రక్రియను విఎంసి ఇంజినీరింగ్ విభాగం, ప్రజారోగ్య విభాగం మొక్కుబడిగా నిర్వహించింది. విజయవాడ సెంట్రల్, (మిగతా 2లో)





విజయవాడలో రోడ్లపై నిలిచిన వర్షం నీరు



మోటార్ల ద్వారా నీటిని తోడుతున్న విఎంసి సిబ్బంది

మేథో వికాసానికి శిక్షణా శిబిరాలు దోహదం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: చిన్నారుల్లో మానసిక ఉల్లాసం, మేథో వికాసానికి వేసవి శిక్షణ శిబిరాలు ఎంతో దోహదపడతాయని, స్వచ్ఛందంగా చిన్నారులకు వ్యాయామం, నత్యం వంటివి నేర్పించడంతో పాటు ప్రతిభను పెంచేలా వివిధ అంశాల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక న్యూ ఆర్‌టీసీ కాలనీ మదర్ థెరిస్సా మునిసిపల్ పార్కులో లయన్స్ క్లబ్ ఆఫ్ పేరాల అంకినీడు ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ముఖ్య అతిథిగా హాజరై వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ చిన్నారులకు ఆరోగ్యకరమైన వినోదాన్ని అందించడంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల వంటి జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు వేసవి శిక్షణ శిబిరాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వాహకులు టి.సరోజ మాట్లాడుతూ శిబిరంలో దాదాపు 75 మంది పిల్లలకు పలు అంశాల్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. దీంతోపాటు చిన్నారులకు దంతవైద్య చికిత్స శిబిరం నిర్వహించి దంత సమస్యలను గుర్తించడంతో పాటు ఉచితంగా పేస్టు, బ్రష్‌లు, మందులను అందించడం జరిగిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో శిబిరం సమన్వయకర్త డి.శ్రీనివాసన్, గ్రూప్ కంట్రోలర్ జి.సాయి తేజస్వి, యోగా టీచర్ పి.కమల, డ్యాన్స్ టీచర్ ఎ.శోభ, డ్రాయింగ్ టీచర్ ఎస్.రమ్య, స్టోరీ టీచర్లు ఎల్.శ్రీలత, బి.చంద్రకళ, దంత వైద్య నిపుణులు డా. అట్లూరి నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

నానాటికీ తీసికట్టు !

సాగు విస్తీర్ణం తగ్గిపోయిందనే కారణాన్ని చూపుతూ 2020లో కెసిపి సంస్థ లక్ష్మీపురం ఫ్యాక్టరీని మూతేసింది. దీనికి ముందే హనుమాన్ జంక్షన్ ఫ్యాక్టరీని 2014లో మూతేశారు. ఈ ఏడాది ఫ్యాక్టరీకి క్రషింగ్‌కు వచ్చే చెరకు ఉత్పత్తి అవసరమైన దానిలో మూడోవంతుకు పడిపోతోందని అంచనా వేస్తున్నారు. ఉత్పత్తయ్యే చెరకు 65 నుంచి 70 రోజులు క్రషింగ్‌కు చాలని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో ఫ్యాక్టరీ నిర్వహణ మనుగడపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

భారీగా పెరిగిన పెట్టుబడి

కృష్ణాజిల్లాలో వ్యవసాయ భూముల్లో 75 శాతం విస్తీర్ణాన్ని కౌలు రైతులు సాగు చేస్తున్నారు. చెరకు సాగు పెట్టుబడి వ్యయం ఎకరాకు రూ. 1.20 లక్షలవుతోంది. కౌలు రైతులకు పంట పెట్టుబడి సమకూర్చుకోవడం సమస్యగా మారింది. పండిన పంటలో కనీసం 12 టన్నుల నుంచి 17 టన్నుల వరకు భూ యజమానికి కౌలు చెల్లించాల్సి వస్తోంది. అధిక వర్షాలు కురిసిన పరిస్థితుల్లో ఎకరాకు 30 టన్నులు దిగుబడులు రావడం కష్టంగా మారుతోంది. ప్రోత్సాహాలతో కలిపి సంస్థ యాజమాన్యం టన్నుకు రూ. 3,600 ఇచ్చినా కౌలు రైతులకు గిట్టుబాటవ్వని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో చెరకు పంట సాగుకు కౌలు రైతులు మొగ్గు చూపడం లేదు.

జోరున వర్షం... రోడ్లు జలమయం

పశ్చిమ మండల పరిధిలో 34.6 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురిసి జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైంది. విజయవాడ దక్షిణ మండలంలో 34.2 మిల్లీమీటర్లు, తూర్పు మండలంలో 34.0 మిల్లీమీటర్లు, విజయవాడ రూరల్ 32.8 మిల్లీమీటర్లు, మైలవరం 24.2 ఎంఎం, విసన్నపేట 15.2, జి కొండూరు 14.2, ఎ కొండూరు 14.0 ఎం.ఎం, రెడ్డిగూడెం 10.4 ఎంఎం, ఇబ్రహీంపట్నం 8.4, తిరువూరు 2.8, వీరులపాడు 2.8, గంపలగూడెం 2.4, కంచికచర్ల 2.4, నందిగామ మండలంలో 1.4 మిల్లీమీటర్ల చొప్పున వర్షం నమోదైంది.

విజయవాడలో స్తంభించిన పారిశుధ్యం



ఏమో కానీ గతం నుంచి అతి తక్కువగా ఇస్తున్న రూ.13 వేలు వేతనాన్ని కూడా గత నెల ఇవ్వలేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెరిగిన ధరల కనుగుణంగా ప్రతి క్లాప్ ఆటో డ్రైవర్‌కు నెలకు రూ.18,500 ఇవ్వాల్సి ఉంది. పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ధరల కనుగుణంగా వేతనాలు పెంచాలని, వేధింపులు ఆపాలని, వేతనాల్లో కత్తిరింపులు నిలుపుదల చేయాలని తదితర డిమాండ్స్‌ను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16వ తేదీ నుంచి నగర వ్యాప్తంగా ఉన్న క్లాప్ ఆటో డ్రైవర్లు సమ్మె బాట పట్టి, వారి ఆందోళనను కొనసాగిస్తున్నారు. 18వ తేదీన ఎపి మునిసిల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వందలాది మంది క్లాప్ ఆటో డ్రైవర్లు ఎక్సెల్‌ప్లాంట్ వద్ద ధర్నా నిర్వహించారు. పెరిగిన ధరల నేపథ్యంలో కుటుంబాలు గడవటం కష్టంగా ఉందని, తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించేంత వరకు పనుల్లోకి వచ్చేది లేదని ఆటో డ్రైవర్లు స్పష్టం చేస్తున్నా, చెత్త తరలింపు ఎక్కడికక్కడ ఆగిపోతూ వర్షాల కారణంగా రోజురోజుకు పారిశుధ్యం క్షీణిస్తూ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నా విఎంసి అధికారులు, సదరు కాంట్రాక్టర్ తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. నగరపాలక సంస్థ నుంచి తనకు గత ఫిబ్రవరి నుంచి రూ.5.50 కోట్లకు పైగా బిల్లులు రావాల్సి ఉందని, అప్పులు చేసి తాను జీతాలు ఇవ్వలేనని సదరు కాంట్రాక్టర్ మొండివైఖరితో క్లాప్ ఆటోలన్నీ ఆగిపోవడంతో విఎంసి పరిధిలో ఉన్న 11 బిగ్ కాంపాక్టర్లు, మరో 34 స్మాల్ కాంపాక్టర్లు, మరో 9 టిప్పర్లు, టాక్టర్లు, 25 సిఎన్‌జి ఆటోలతో ఆయా డివిజన్లలో ఉత్పత్తి అయిన చెత్త తరలింపు ప్రక్రియ నడుస్తోంది. ప్రతి డివిజన్‌కు మూడు క్లాప్ ఆటోల ద్వారా ట్రాన్స్‌ఫర్ స్టేషన్స్‌కు చెత్తను తరలించాల్సి ఉండగా అవి అందుబాటులో లేక ప్రస్తుతం మూడు డివిజన్లకు కలిపి ఒక వాహనం ద్వారా చెత్త తరలిస్తున్నట్లు పలువురు శానిటరీ ఇనిస్పెక్టర్లు తెలుపుతున్నారు. పెరిగిన పని భారంతో నగర వ్యాప్తంగా ఏడు వేల మంది పారిశుధ్య కార్మికులు అవసరమని గత కొన్నేళ్ల నుంచి కౌన్సిల్ సాక్షిగా అధికార, విపక్ష పార్టీల కార్పొరేటర్లు గొంతెత్తి అరుస్తున్నా కార్మికుల భర్తీ కాగితాలకే పరిమితమైంది. ప్రజల నుంచి చెత్త పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నా పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్లాప్ ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించి పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని కోరుతున్నారు.

విస్తృతంగా పోలీసు తనిఖీలు

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, ఫుట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు శనివారం జరిగాయి. డిప్యూటి పోలీస్ కమీషనర్ల పర్యవేక్షణలో ఆయా డివిజన్ల ఏ.సి.పి.ల ఆధ్వర్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి విస్తతంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించడంతో పాటు వాహన తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్, రూట్ మార్చ్ లు , ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించారు. స్థానిక ప్రజలు ఎటువంటి అపోహలకు గురికాకుండా మేమున్నాం అని భరోసా ఇచ్చేవిధంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికలు ముగిసిన అనంతరం జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు,



క్షుణ్ణంగా సోదాలు చేయడం జరుగుతుందని పోలీసు అధికారులు వ్యక్తం చేశారు. ఎటువంటి అల్లర్లు, గొడవలు, ఇతర సమస్యలు సష్టించిన లేదా ప్రేరేపించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకష్ణ హెచ్చరించారు.

పబ్లిక్ నోటీసు

నేను, అనగా ఆదిమూలం సారణీ దేవి, భర్త: అందె మహేశ్ సూర్య భాస్కర రావు, హిందువు, వయస్సు: 45 సం., గృహిణి మరియు ఆస్తుల వలన జీవనం, నివాసం: ఫ్లాట్ నెం. 204, సూరజ్ అపార్ట్ మెంటు, కృష్ణా నగర్, మహారాణి పేట, విశాఖపట్నం సిటీ అండ్ జిల్లా, హాల్ మకాం విజయవాడ, యావన్మందికి తెలియ చేయునది...

1) నాకు గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీసు ఫైల్ నందు నా పేరున దాసరి నాగరాజు మరియొకరు వ్రాయించి ఇచ్చినట్టి డాక్యుమెంట్ నంబరు 620/2014గా ది.29-1-2014న రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు ద్వారా సంక్రమించి నట్టి, గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్ వారి యిలాకా, తాడేపల్లి మండలం, పెనుమాక గ్రామములో డి.నెం. 159/సి దాఖలా 1వ నంబరు ప్లాటులో 112.5 చ.గ.ల ఖాళీ నివేశన స్థలము కలదు.

2) ది.9-5-2024 నేను విజయవాడ, మా అమ్మ గారి ఇంటికి వచ్చినాను. పై స్థలము విషయములోను, మరికొన్ని ఆస్తుల విషయములోను, కొన్ని సలహాలు అవసరము అయ్యి నేను, విజయవాడ, గాంధీనగర్ లో ఉన్న మా లాయరు గారి ఆఫీసుకు అదే రోజు సాయంత్రం పై దస్తావేజు, యితర దస్తావేజుల ఒరిజినల్స్ తీసుకొని మా అమ్మగారితో కలసి వెళ్ళినాను. కన్సల్టేషన్ తరువాత నేను, మా అమ్మగారు గాంధీ నగరంలో ఉన్న ఒక ఫోటోస్టాట్ షాపుకు వెళ్లి పై దస్తావేజు, యితర దస్తావేజులు ఫోటోస్టాట్ కాపీలు తీయించినాము. తరువాత వన్ టౌన్, బి.ఆర్.పి. రోడ్‌లో డోర్ నెం.11-1-12 నందు గల మా ఇంటికి వెళ్లినాము. మరునాడు పై దస్తావేజు, యితర దస్తావేజులను వాటి ఫోటోస్టాట్ కాపీలను సరి చూచుకొను సందర్భములో, మాకు పై దస్తావేజు ఒరిజినల్ కనుపించలేదు. ఇల్లు మొత్తము వెదకినాము, కనుపించలేదు. తరువాత గాంధీనగరం వెళ్లి ఫోటోస్టాట్ షాపు లోను, లాయర్ గారి ఆఫీసు లోను వాకబు చేసినాము. కాని పై దస్తావేజు ఆచూకి దొరకలేదు. అప్పటి నుంచి వెతకుచున్నాము కాని, ఇంతవరకు దొరకలేదు.

3) కాబట్టి పై దస్తావేజు ఒరిజినల్‌ను ఎవరైనా దుర్వినియోగ పరచిన, అట్టి చర్యలు/ వ్యవహారములు చట్ట పూర్వకముగా చెల్లవని, అట్టి వారిపై చట్ట ప్రకారము చర్యలు తీసుకొనుట జరుగునని ఇందు మూలముగా తెలియచేయట మయినది.

4) పై దస్తావేజు ఒరిజినల్ ఎవరికయినా దొరికినచో, అట్టి వారు దయ ఉంచి సదరు దస్తావేజును పైన ఉదహరించిన, నా యొక్క అడ్రస్‌లో నాకు అప్పగించ గలరు. అట్టి వారికి తగిన విధముగా పారితోషికములు, ఇతర ఖర్చులు, ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియచేయడమయినది.

విజయవాడ ఇట్లు
ది.24-5-2024 **ఆదిమూలం సారణీ దేవి**

ప్రకటన

దారా శివ పార్వతి పాసుబుక్ టైటిల్ డిడ్, కె.మంజులత, కె.ధన్యశ్రీ ల డాక్యుమెంట్ 3048/2018, గన్నవరంలో జిరాక్స్ నిమిత్తం బైక్ మీద 20-5-24 న వెళుతుండగా పోయినవి. దారిలో వెతికి నన్ను దొరకలేదు. అవి ఎవరికైనా దొరికిన ఎడల ఈ కింది నెంబర్కు ఫోన్ చేసి ఇవ్వగలరు.

కె.మంజులత,
కె.ధన్యశ్రీ,
గన్నవరం,
9441097504

CHANGE OF NAME

I, MAHAMMAD JAMAL SAHEB(old name) S/o. MAHAMMAD REHAMATHULLA & MAHAMMAD FATHIMA Residint of D.No.44-5-6,Padavalaeru,Gunadala,Vijayawada,NTR Dist,AP.My Name has been changed to **MOHAMMAD JAMAL SAHEB (new name)**. Hereafter my name is known as **MOHAMMAD JAMAL SAHEB.**

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింట్ అయిన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్. మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపనది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **మంగళపూడి చిన వెంకటేశ్వర్లు, S/o. మంగళపూడి కోటయ్య, వయస్సు :** 43సంIIలు, **నివాసం :** డోర్ నెం. 3-70, కంచికచర్ల గ్రామం, కంచికచర్ల మంII, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : కృష్ణా జిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, కంచికచర్ల గ్రామ పంచాయితీ ఏరియాలోని కంచికచర్ల గ్రామం తాలూకు, డి.నెం. 532/4బి2 రు, య2-75 శెంట్లు మింజుమలె 3వ వార్డులో మాకుగల య.0-13శెంట్లు మింజుమిలె యII0-02 1/4 శెంట్లు అనగా చIIగII 109లు, **డాక్యుమెంట్ నెం.: 1270/2009** గల ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు : తూర్పు :** జల్లి దేవదానం గారి యిల్లు, **దక్షిణం :** కొండూరు బాబు గారి స్థలము, ఇల్లు, **పడమర :** యీ రోజున మా వలన మంగళపూడి పెద వెంకటేశ్వర్లు గారు క్రయంపొందుచున్న స్థలము, **ఉత్తరం :** పంచాయితీ రోడ్డు.

జి. హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : **9848022542**

IN THE COURT OF THE MOTOR ACCIDENTS, CLAIMS TRIBUNAL
Woman court: AT: KHAMMAM
I. A. No 2/2023
MVOP NO 526/2021

BETWEEN
1)pallanti beby and others ...Claim Petitioner
AND
Mekala srinivas@srinu and Others ...Respondents

To
Respondent No 1
mekala srinivas @ srinu S/O ramarao, age:33 years, Occu:driver indiramma colony. Gurja village, mudinepalli mandal. Krishna dist.
Respondent no 2
shaik mahabub subani s/o. Yakub, age:50 years, occu:owner of the bolero van bearing No. TS 16TA-7082, R/O H. No 2-127, main road, gurja (v), mudinepally(m), krishna District .

NOTICE

Take notice that the above named claim petitioners filed the above OP against you and others for grant of compensation and the same is posted to 11-06-2024 for your appearance . You are hereby directed to appear before the Hon'ble Court on or before 11-06-2024 at 10:30 A.M in person or through an advocate without fail. If you failed the matter will be decided exparte against you

//By order of the court//

Seelam Chennareddy
Palavelli Venkteswarlu
T. Vishnu Vardhanreddy
ADVOCATES , KHAMMAM
Cell-9440423645,9849330200

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL,
VI ADDL DISTRICT JUDGE
AT: SATHUPALLI
M.A.T.O.P.No.576 of 2021

Between:-
Dandu Nagamani and others ...Claim Petitioners
AND
Guntha Ramamurthy others ...Respondents/Respondents

To
Respondents No.1&2
R1. Guntha Ramamurthy, S/o Krishnaiah, Age: Major, Occ: Driver of the Lorry bearing No.AP 26 TD-2266, R/o. H.No.9-35, Panchayath office Road, Penugolanu (Vill& Mandal), Krishna Disrt, A.P-521401.
R2. Chagantipati Veera Anjaneyulu, S/o. Shankar Rao, Age: Major, Occ: Owner of the Lorry bearing No.AP 26 TD-2266, R/o. H.No:69-3-46/3, Beside NSM, Patamata, Vijayawada Urban, Krishna District, AP-520010.

Take Notice that the above named Claim Petitioners have filed the above O.P. against the respondents claiming compensation. The above case is stands posted to 28-06-2024 for your appearance. Therefore, you are here by directed to appear before the Hon'ble court on 28-06-2024 at about 10-30 A.M. in person or through an advocate without fail. Failing which the matter will be decided ex-parte against you.

//by order of the Hon'ble court//

25-05-2024
Khammam.

Yeginati Nageswar Rao,
Avocate, Khammam,
Cell No.9848368823.

మహారాజశ్రీ కుటుంబ న్యాయమూర్తి వారి న్యాయస్థానంలో ఒంగోలువారి ఎదుట
ప్రకాశం జిల్లా
FC OP : 39/2023

Between
Shaik mahaboob Johny .... petitioner
And
Zulfikar Ali Mohammad .... Respondent

To
Zulfikar Ali Mohammad
s/o Mohammad Mustafa Kamal Pasha saheb R/o door no 44-8-5,
SV Narasaiah street,
Near Ram gopal Theatre,
Gunadala,Machavaram,
Vijayawada urban NTR district

పై నెంబర్ కేసులో ఇన్ని పర్యాయములు కోర్టు ద్వారా మీకు నోటీసు పంపినప్పటికీ మీరు ఏదో రకంగా తిప్పి పంపుచున్నందున న్యాయస్థానం వారి ఉత్తర్వుల ప్రకారం తేదీ 20-06-2024 న వాయిదా అయి ఉన్నది ఆరోజు ఉదయం 10.30 నిమిషాలకి శ్రీయుత కుటుంబ న్యాయస్థానం వారి ఎదుట మీరు హాజరు కావలసిందిగా తెలియజేయడమైనది లేని యెడల మీ పరోక్షమున వాజ్యం తీర్మానించబడునని తెలుసుకోనేది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పిటిషనర్ తరపు అడ్వకేట్స్
ధారా వెంకటేశ్వర వశిష్ట.
నూతలపాటి ఇన్నయ్య బాబు.
దర్నాసి హరి బాబు.
రూం నెంబర్ 4 ,బి బ్లాకు, న్యాయవాది సదన్, ఒంగోలు

చంద్రయ్య డ్రెయిన్ పూడికతీత పనులు చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-గుడివాడరూరల్ : చంద్రయ్య డ్రయిన్‌పై ఆధారపడి వేల ఎకరాలు సాగు చేసుకుంటున్నారని, కానీ ఇప్పటి వరకు పూడిక తీత పనులు చేపట్టకపోవడం దారుణమని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం పెదఎరుకపాడు వద్ద ఉన్న చంద్రయ్య డ్రయిన్ స్థితిగతులను రైతులతో కలసి ఆయన పరిశీలించారు. రాబోయే నెలలో వ్యవసాయ పనులు రైతులు ముమ్మరంగా చేపట్టే తరుణంలో అధికారులు త్వరితగతిన పూడిక తీత పనులు చేపట్టి రైతులు ముంపు బారిన పడకుండా ఆదుకోవాలన్నారు. కృష్ణాజిల్లాలో మురుగు కాలవల పరిస్థితి ఇప్పుడు ఆగమ్యగోచరంగా ఉందని, ప్రస్తుతం చంద్రయ్య డ్రయిన్‌లో నిలబడి ఉండి మట్టి మేట వేసిన పరిస్థితి చూస్తుంటే అధిక వర్షాలకు రైతులు పూర్తిగా నష్టపోయే పరస్థితి ఉందన్నారు. కొన్ని ఏళ్లగా గత ఏడాది రైతులు ఏదైనా ముంపు వచ్చినప్పుడు, తుఫాను ప్రభావంతో డ్రయిన్ పూడిక తీయ్యకపోవడం వలన డ్రయిన్‌లో నీరు ఎగదన్ని పంట పొలాలు వారం నుంచి పది రోజులు నీళ్లలో ఉండటాన్ని మనం చూస్తున్నామన్నారు. ప్రభుత్వానికి రైతులు పన్నులు కడతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. నాట్లు వేసిన దగ్గర నుంచి పంట చేతికొచ్చి పంట కోసే సమయంలో భారీ వర్షాలకు రైతులు లక్షలాది రూపాయలు నష్టపోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా శ్రద్ధ తీసుకుని యుద్ధ ప్రాతిపధికన డ్రయిన్లలో పూడిక తీత, డ్రయిన్ల పక్కన ఉన్న పెద్ద పెద్ద చెట్లను తొలగించాలని, కృష్ణాజిల్లాలో ఉన్నటువంటి మురికి కాలువలతో పాటు చంద్రయ్య డ్రయిన్ రైతులకు ఉపశమనం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది సార్వా సీజన్‌కు పంటలు మునిగిపోతే ఇక్కడ నుంచి వాహనాలలో వెళ్లి పోలుకొండ దగ్గర చంద్రయ్య డ్రయిన్ షటర్‌ను లేపితే గాని కొంతలో కొంత పంట కాపాడుకోవడం జరిగిందన్నారు. కొంత మంది రైతులు ఊడ్చిన నారు మొత్తం పోతే బాపట్ల, ఇబ్రహీంపట్నం రెండుసార్లు అధిక ప్రయాసకు, అధిక ఖర్చుకు రైతులు గురైన పరిస్థితి ఉందన్నారు. జిల్లా పరిషత్ మీటింగ్‌లో కెమికల్ స్ప్రే చెయ్యాలని కోరితే ఇప్పటికి చర్యలు తీసుకోలేదన్నారు. అపదర్మ పభ్రుత్వం ఉన్నా బాధ్యత ఉందని ఖరీఫ్ సీజన్ వచ్చేసిందని డ్రయిన్లలో మేటలు వేసిన మట్టిని, తూడును తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతులు, రైతు సంఘం నాయకులు డ్రయినేజి డీఈ గణపతిని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శొంఠి ఉమా మహేశ్వరరావు, రైతులు దారపురెడ్డి కమలబాబు, కోనా వెంకటేశ్వరరావు, మండపాక ఈశ్వరరావు, వెన్న సురేష్, కేబీసీ పున్నయ్య, రాజనాల సురేష్, కడవకొల్లు ఆంజనేయులు, దారపురెడ్డి రాంబాబు, మండపాక శ్రీనివాసరావు, నున్న ప్రసాదు, నాగేశ్వరరావు, దారపురెడ్డి మణీశ్వరరావు, గడ్డం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



డీఈ గణపతికి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘ నాయకులు




చంద్రయ్య డ్రయిన్‌లో నిలబడి నిరసన తెలియజేస్తున్న రైతులు, రైతు సంఘ నాయకులు



రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దు : సిఐ

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండల పరిధిలో ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4న జరిగే సమయంలో అన్ని పార్టీ అభ్యర్థులు ఎటువంటి అల్లర్లు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కంకిపాడు సిఐ శ్రీనివాస్ పలు కొన్ని సూచనలు చేశారు. 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని, అదేవిధంగా డీజేలు పెట్టడం, బైక్స్ సైలెన్సర్లు తీసి అల్లర్లు చేయటంగాని, బాణాసంచా కాల్చడం గాని నిషేధం అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించరాదన్నారు. సోషల్ మీడియాలో ఎవరూ కూడా రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయకూడదని అన్నారు. ఈ సమావేశంలో కంకిపాడు ఎస్సై-1 సందీప్ , ఎస్సై-2 తాతాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు



నగదును మహిళకు అందిస్తున్న డిపో మేనేజర్ హనుమంతరావు

పోగొట్టుకున్న నగదు అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులో చల్లపల్లి నుండి మోపిదేవికి వచ్చేందుకు బస్సు ఎక్కిన బొప్పిడి అనసూయ అనే ప్రయాణికురాలు ఆ బస్సులో రూ 55 వేల నగదు మర్చిపోయి బస్సు దిగేసింది. అనంతరం నగదు విషయం గుర్తుకు రావడంతో వెంటనే ఆమె అవనిగడ్డ డిపోకు చేరుకొని డబ్బు పోగొట్టుకున్న విషయాన్ని డిపో ఎంక్వయిరీ పాయింట్ కు వచ్చి తెలియపరచగా ఆమె ప్రయాణం చేసిన బస్ సర్వీసు కండక్టర్ అయిన పి శ్రీనివాసరావు కు డిపో అధికారులు విషయం చెప్పి బస్సులో వెతకగా బస్సు సీటు కింద రూ 55 వేల నగదు కలిగిన కవరు కనుగొన్నారు. తన పోగొట్టుకున్న నగదును తనకు తిరిగి భద్రంగా అప్పగించినందుకు ఆర్టీసీ డిపో మేనేజర్ తో పాటు సిబ్బందికి కండక్టర్కు కతజ్ఞతలు తెలిపింది.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శాఖా గ్రంథాలయం వద్ద శనివారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు నీతికథలు బోధించి వాటి ద్వారా విజ్ఞానాన్ని జి. లక్ష్మి పెంపొందించారు. అనంతరం విద్యార్థులకు కబడ్డీ, లెమన్ స్పూన్ ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు చివరి రోజు బహుమతులు అందజేస్తామని లైబ్రరిన్ టి వాణి తెలిపారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** శాఖాగ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శనివారం విద్యార్థులకు రంగుల కాగితాలతో ఫ్లవర్స్, డెకరేషన్ ఐటెమ్స్ తయారీపై క్రాఫ్ట్ టీచర్ ఎన్. శిరీష శిక్షణనిచ్చారు. పుస్తక పఠనం, డ్యాన్స్ నేర్పించి వీటివల్ల ఉపయోగాలు తెలియజేశారు. వేసవి శెలవుల్లో ఇటువంటివి నేర్చుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయ అధికారి బి.రమణి, సిబ్బంది పాల్గొని గ్రంథాలయాల వల్ల ఉపయోగాలు తెలియజేశారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో భాగంగా అవనిగడ్డలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో విద్యార్థులకు వివిధ విభాగాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రలేఖనం డాన్స్ పాటలు పుస్తక పఠనం మొదలగు అంశాలలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి అన్వర్ భాష, డి బాలునాయక్, ఎం వెంకటేష్ పాల్గొని విద్యార్థులకు శిక్షణ ఇవ్వగా గ్రంథాలయ అధికారి జే ప్రభుదాస్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.



ఇళ్ల వద్ద నిలిచిన నీరు

నీట మునిగిన రహదారులు

ప్రజాశక్తి-గన్నవరం : భారీ వర్షంతో గన్నవరం మండలంలో లోతట్టు గ్రామాలు నీట మునిగాయి. బిబిగూడెంలో రోడ్డు పక్కన ఇళ్లు మునిగాయి. విఎన్. పురం, దాసరి కాలనీ, సుందరయ్య కాలనీ, రమణమ్మ చెరువులో పల్లపు ఏరియాలకు నీరు చేరింది. మురుగు కాలువలు నిండి రోడ్లపై నీరు ప్రవహించింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

బుద్ధప్రసాద్‌కు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మత్స్యకారులకు ఎల్లవేళలా అండగా ఉంటానని మాజీ ఉపసభాపతి, అవనిగడ్డ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ హామీ ఇచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో మత్స్యకార సంఘాల ప్రతినిధులు బుద్ధ ప్రసాద్ ను కలిశారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలలో తన విజయం కాంక్షిస్తూ ప్రచారం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ ను వారంతా శాలువా పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు, ఆ సంఘాల ప్రతినిధులు లంకె శ్రీనివాస ప్రసాద్, కర్రీ కష్ణమూర్తి, నాగిడి పోతురాజు, సైకం విజయభాస్క రరావు, బొడ్డు రామ్మోహన్రావు కుక్కిలిగడ్డ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మారెళ్ల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం జిమ్ కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు స్టేడియం జీవితకాల సభ్యులు, జిమ్ క్రీడాకారుల సమక్షంలో ఘనంగా జరిగాయి. శనివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో వెంకటేశ్వరరావును దుశ్శాలువాతో సత్కరించి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ స్టేడియం లంక దాసరి ప్రసాదరావు మాట్లాడుతూ గుడివాడ పట్టణంతోపాటు పలు ప్రాంతాల ఔత్సాహికులైన వారిని క్రీడాకారులుగా కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరరావు తీర్చిదిద్దారని అన్నారు. అలా తీర్చబడిన వారిలో తాను ఒకడిని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం జీవితకాల సభ్యులు వల్లభనేని లక్ష్మీ కష్ణ వరప్రసాద్, దుప్పలపూడి రవికుమార్, జిమ్ సభ్యులు సాగిరాజు ఉదయ భాస్కరరాజు, సి.వి రమేష్ బాబు, బాబు మాస్టారు, చింత సత్యనారాయణ, జిమ్ ట్రైనర్ నరేంద్ర, నాగరాజుతో పాటు పలువురు జిమ్ విద్యార్థులు పాల్గొన్నారు.



మారెళ్ళకు శభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

వ్యాను డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

పెనమలూరు : వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికి వెళ్లి తడి,పొడి చెత్త సేకరించే వ్యాన్లు డ్రైవర్లు సమస్యలు పరిష్కరించాలని సిఐటియు యూనియన్ కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు అన్నారు. ఈ సందర్భంగా వారి సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని శనివారం అందించారు. అనంతరం ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ వ్యాన్ డ్రైవర్లకు రెండు నెలల జీతం అడ్వాన్స్ ఇచ్చామని పత్రికల్లో వచ్చిందని, ఇందులో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. అలాగే ప్రతి వ్యాన్ డ్రైవర్ కి సంవత్సరానికి రెండు వేల రూపాయల జీతం పెంచుతామని హామీ ఇచ్చి ఏడు వందల రూపాయలు పెంచి సరిపెట్టుకోమని చెప్పడం శ్రమదోపిడీ చేయడమేనన్నారు. వ్యాన్ డ్రైవర్‌గా పనిచేసేప్రతి కార్మికుడికీ. 18,500 రూపాయల జీతం ఇవ్వాలని, ఐడెంటి కార్డు ఇవ్వాలని, సకాలంలో కార్మికులకు జీతాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాన్ డ్రైవర్ల సిఐటియు అధ్యక్షులు ఎస్. నేరెళ్ల. వ్యాన్ డ్రైవర్ల సిఐటియు ఉపాధ్యక్షులు జి.నరసింహారావు. వ్యాన్ డ్రైవర్ల సిఐటియు కార్యదర్శి ఆర్. నరేంద్ర. వ్యాన్ డ్రైవర్ల సిఐటియు సహాయ కార్యదర్శి నజీర్, వ్యాన్ డ్రైవర్ల సిఐటియుకోశాధికారి సురేష్, వ్యాన్ డ్రైవర్ల సిఐటియు కమిటీ నెంబర్. నవీన్ శ్రీహరి, సూర్యనారాయణ, కార్మికులు పాల్గొన్నారు.



కమిషనరుకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు, డ్రైవర్లు

సూర్యప్రకాశరావుకు నివాళి


మృతదేహాన్ని సందర్శించిన నాయకులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సిపిఐ ఇబ్రహీంపట్నం సీనియర్ నడకుదిటి సూర్య ప్రకాశరావు అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సిపిఎం కొండపల్లి టౌన్ కమిటీ నాయకులు ఎ.విఠల్ రావు, బి రామసీతా సిపియం కొండపల్లి టౌన్ సెక్రటరీ యం మహేష్ సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుమారు 45 ఏళ్ల పాటు కమ్యూనిస్టు పార్టీ సేవలందిస్తూ ఇబ్రహీంపట్నం ప్రజానీకానికి తనదైన శైలిలో ప్రజా ఉద్యమాల్లో పాల్గొని కమ్యూనిస్టు భావజాలాలతో కట్టుబడి ఉన్నారన్నారు.

అవినీతిపై విచారణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జూపూడిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరిగినట్లుగా ఉపాధి హామీ కూలీలు కొంతమంది ఆరోపించడంతో, దీనిపై విచారణ జరిపి ఈ నెల 26వ తేదీ నాటికి డ్రామా కార్యాలయంలో నివేదిక సమర్పించాలని ద్వారా ప్రాజెక్టు డైరెక్టర్ జె.సునీత ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఇబ్రహీంపట్నం లోని డ్వాక్రా భవన్లో శనివారం జిల్లా అంబుడ్స్ మెన్ ఇమ్మానియేలు రాజు, విజయవాడ క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి వెంకటేశ్వరరావు విచారణ చేపట్టారు. ఉపాధి హామీ కూలీలు మేట్స్ సిబ్బంది విచారణకు హాజరయ్యారు. జూపూడిలోని ఉపాధి హామీ పనుల్లో అవినీతిని ప్రశ్నిస్తున్న వారిపై అధికారులు దుర్భాషలు ఆడుతున్నారంటూ ఉపాధి హామీ కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఆరోపణలు చేశారు. వందమంది పనిచేస్తే 300 మందికి హాజరు వేస్తున్నట్టు కూలీలు ఆరోపిస్తున్నారు. విచారణ చేపట్టిన అధికారులు ఇరువురి వాంగ్మూలాన్ని తీసుకున్నారు. నివేదికను జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు సమర్పిస్తామని తెలిపారు.


విచారిస్తున్న అధికారులు


నందిగామలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పోలీసుల కవాతు

ప్రజాశక్తి - నందిగామ : సాధారణ ఎన్నికల జరిగిన నేపథ్యంలో ప్రజలు శాంతిభద్రతలు పరిరక్షణకే మాగల్లు గ్రామంలో నందిగామ పోలీసులు శనివారం ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. 2024సం. సార్వత్రిక ఎన్నికల జరిగిన నేపథ్యంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత గ్రామాల్లో ప్రజల ఇబ్బంది పడకుండా మంచి వాతావరణంలో ఉండాలని పోలీసులు సూచించారు. ఎటువంటి రాజకీయ పార్టీలు ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా పోలీస్ వారు ఉన్నారని నందిగామ సిఐ హనీష్ పేర్కొన్నారు. ఎస్ఐలు పండుదోర , దుర్గమహేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు.

కళాశాలలో జాబ్ ఎచీవర్స్ డే

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యార్థుల నైపుణ్యం, సామర్థ్యంపై పరిశ్రమల విశ్వాసాన్ని ప్రతిబింబించేలా క్యాంపస్ ప్లేస్ మెంట్ లు ఉన్నాయని సాంకతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. పాలిటెక్నిక్ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగం కల్పించటమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ప్రభుత్వ సాంకేతిక పాలిటెక్నక్ కళాశాలలో శనివారం జాబ్ ఎచీవర్స్ డే ను నిర్వహించారు. విజయవాడ పాలిటెక్నిక్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగరాణి మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారిలో 12,000 మంది విద్యార్థులు వివిధ ప్రముఖ సంస్థలలో క్యాంపస్ ప్లేస్ మెంట్లు సాధించారన్నారు.

రాష్ట్రంలో తొలిసారిగా వి.ఎ.ఎక్మో చికిత్స

ఆస్టర్ రమేష్ హాస్పటల్స్‌లో అత్యాధునిక వైద్య సేవలు



చికిత్స గురించి వివరిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : రాష్ట్రంలోనే తొలిసారిగా వి.ఎ.ఎక్మో చికిత్స ద్వారా హార్ట్ ఎటాక్‌కు గురైన యువ ఇంజనీర్‌కు ఆస్టర్ రమేష్ హాస్పటల్స్ అత్యుత్తమ వైద్యం అందించినట్లు ఆస్టర్ రమేష్ హాస్పటల్స్ సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ రామారావు తెలిపారు. గుంటూరులోని హాస్పటల్ కాన్ఫరెన్స్‌హాల్ నందు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ఫోసిస్ కంపెనీలో సాఫ్టువేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న 35 సంవత్సరాల యువకుడు మంగళగిరిలోని గుడికి వెళ్లి వస్తూ ఛాతి నొప్పిగా, బరువుగా అనిపించి గ్యాస్‌నొప్పి అనుకుని టాబ్లెట్ తీసుకున్నాడన్నారు. అయితే నెప్పి తీవ్రత పెరగడంతో మంగళగిరిలోని స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఈసీజీ పరీక్ష నిర్వహించి వెంటనే గుండె జబ్బుల వైద్యం అందించే హాస్పటల్‌కు వెళ్లాల్సిందిగా సూచించారన్నారు. వారు వెంటనే రమేష్ హాస్పటల్స్‌కు వచ్చారని ఆసుపత్రికి రాగానే రోగిని పరీక్షించి గుండె పంపింగ్ తగ్గిపోవడం, కార్డియోజెనిక్ షాక్, పల్మనరీ ఎడిమా వంటి క్లిష్టమైన పరిస్థితిలో ఉన్న రోగికి వెంటనే వెంటిలేటర్ అమర్చి చికిత్స ప్రారంభించినట్లు తెలిపారు. ఇంట్రా అయోటిక్ బెలూన్ పంపు అమర్చి యాంజియోగ్రామ్ పరీక్ష నిర్వహించగా గుండెకు రక్తాన్ని అందించే ప్రధాన రక్తనాళం 100 శాతం రక్తపు గడ్డలతో పూడిపోయి ఉండటం గమనించినట్లు తెలిపారు. వెంటనే ఎమర్జెన్సీ యాంటియోప్లాస్టీ చికిత్స ద్వారా రక్తపు గడ్డలను తొలగించినట్లు తెలిపారు. ఇటువంటి వైద్య చికిత్స మొదటిసారిగా ఆస్టర్ రమేష్ హాస్పటల్స్‌లో నిర్వహించామని తెలిపారు. సడన్ హార్ట్ ఎటాక్ వలన సంభవించే దుష్ఫలితాలను అధిగమించడానికి ఎక్మో తరహా వైద్య విధానం ఎంతో మేలు చేస్తుందని డాక్టర్ సరిత తెలిపారు. ఈ సందర్భంగా అత్యాధునిక వైద్యం అందించిన ఆస్టర్ రమేష్ హాస్పటల్ వైద్య బృందాన్ని ఆస్టర్ రమేష్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు అభినందించారు. ఈ సమావేశంలో ఆస్టర్ రమేష్ హాస్పటల్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మమత రాయపాటి, బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ డాక్టర్ కార్తీక్ చౌదరి పలువురు వైద్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి


మాట్లాడుతున్న ప్రవలిక

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు పారిశ్రామికరంగానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే చక్కని ఉపాధి అవకాశాలను పొందుతారని గ్లోబల్ స్టార్ సంస్థ మేనేజర్ ప్రవలిక అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్లేస్‌మెంట్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్లోబల్ స్టార్ సంస్థ నిర్వహించిన ఈ డ్రైవ్‌లో పలు సంస్థలకు తొలి దశలో 16 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డ్రైవ్‌ను ప్రారంభించిన ప్రవలిక మాట్లాడుతూ విద్యార్థులు తమతమ కోర్సులకు సంబంధించిన విజ్ఞానంతో పాటుగా తమతమ రంగాల్లో చోటు చేసుకుంటున్న మార్పులను, ప్రపంచ వ్యాపితంగా చోటు చేసుకుంటున్న నూతన అంశాలపై పట్టు సాధించాలన్నారు. విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే అనుకున్న విజయాలను సాధిస్తారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, అసిస్టెంట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రమేష్ పాల్గొన్నారు.

ఐదు ట్రిలియన్ డాలర్లను దాటిన మార్కెట్ క్యాపిటలైజేషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్ఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్‌ను ఐదు ట్రిలియన్ యుఎస్ డాలర్లను అధిగమించినట్లు సంస్థ ప్రతినిధి కె.రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈక్విటీ మార్కెట్‌లో ఈవృద్ధి కేవలం పెద్ద క్యాపిటలైజేషన్ స్టాక్‌లకు మాత్రమే పరిమితం కాదని సూచిస్తుందని అన్నారు. లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రయాణం రెండు ట్రిలియన్ యూఎస్ డాలర్లవరకు సుమారు 46 నెలలు పట్టగా మూడు ట్రిలియన్ నుండి నాలుగు ట్రిలియన్ యూఎస్ డాలర్లు చేరేందుకు 30 నెలల సమయం పట్టిందని తెలిపారు. ప్రస్తుతం క ట్రిలియన్‌యూఎస్ డాలర్లను చేరుకోవడానికి ఆరు నెలలు మాత్రమే పట్టిందన్నారు.

డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో సెల్ఫ్ ఫ్లాట్‌ఫారమ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్రికెట్ వీక్షకుల కోసం ప్రత్యేకంగా సెల్ఫ్ సర్వ్ ఫ్లాట్‌ఫారమ్ వెర్షన్ 2.0ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సంస్థ రీజనల్ హెడ్ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసియా కప్, ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్‌లో కూడా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించారని తెలిపారు. ఇపుడు తాజాగా అన్ని భాషలు కవర్ చేసేలా సరికొత్త కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో తెలుగు, భాషతో పాటు హిందీ, తమిళం, కన్నడ, ఇంగ్లీషు వెర్షన్‌తో అన్ని ప్రకటనలకుఅంతరాయం లేకుండా సేవలను అందించే అవకాశం కల్పించినట్లు తెలిపారు.

బంగారు తాపడంకు విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానంలో అమ్మవారి ఆలయం స్వర్ణ తాపడం పనుల నిమిత్తం డోనార్ సెల్‌లో వి.టి.సి.హోసహళ్లి, బెంగళూరుకు చెందిన గురువెల్లి వసంత కుమార్, పద్మ, కుటుంబసభ్యులు శనివారం రూ.1,00,008 లను శ్రీ ఆలయ అధికారులను కలిసి అందజేశారు. ఆలయ అధికారులు వీరికి కనక దుర్గమ్మ అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం చేసి, అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం, చిత్రపటం అందజేశారు.

విజయోత్సవాలకు అనుమతులు లేవు


కంచికచర్లలో మాట్లాడుతున్న సిఐ చంద్రశేఖర్

ప్రజాశక్తి - కంచికచర్ల : జూన్ 4వ తేదీ ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు విజయోత్సవ ర్యాలీలకు ఎటువంటి అనుమతులు లేవని నందిగామ రూరల్ సిఐ చంద్రశేఖర్ అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విజయవాడ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నందిగామ ఎసిపి రవికిరణ్ సారథ్యంలో శనివారం స్థానిక కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో మండల పరిధిలోని రాజకీయ పార్టీల నాయకుల సమావేశం ఎస్ఐ సుబ్రమణ్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా 144 సెక్షన్ పోలీస్ 30 యాక్ట్ అమల్లో ఉందని అన్నారు. ఎటువంటి సభలు సమావేశాలు, విజయోత్స ర్యాలీలకు అనుమతులు లేవన్నారు. ఫలితాలు వెలువడిన రోజున గెలుపొందిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల తరపున ఎవరైనా ర్యాలీలు నిర్వహించి హద్దు మీరితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తిరువూరు : 4న ఓట్ల లెక్కింపును దృష్టిలో పెట్టుకొని లా అండ్ ఆర్డర్ సమస్య తర్వాత ఉందని 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. గ్రామాల్లో తిరువూరు పట్టణంలో ప్రజలకు కౌంటింగ్ సందర్భంగా గెలుపు ఓటములపై ఎటువంటి అల్లర్లు గానీ, గొడవలు గానీ, పదిమంది కలిసి ఒకచోట చర్చించుకోవడం గానీ జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతమైన వాతావరణంలో ఎవరి ఇంటి వద్ద వాళ్లే ప్రచారం మాధ్యమాల్లో చూసుకోవాలన్నారు.

గదులు అద్దెకివ్వాలంటే అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ ఇబ్రహీంపట్నం మండలంలోని జూపూడి గ్రామ పరిధిలో ఉన్న నిమ్రా, నోవా కాలేజీలో జరగనున్న నేపథ్యంలో కళాశాల సమీపంలో ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుం టున్నారు. ఈ చర్యలలో భాగంగా జూన్ 3 నుండి జూన్ 5 వరకు పోలీస్ వారి అనుమతి లేకుండా ఎవరికి రూమ్స్ ఇవ్వొద్దని పోలీసులు నోటీస్ జారీ చేశారు. ఒకవేళ ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీం పట్నం సిఐ సత్యనారాయణ తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయంలో ప్రతిరోజూ జరిగే నిత్యాన్నదానం పథకానికి విస్సా కోడూరు, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన దాత మీసాల రేణుకా స్వాతి శనివారం ఆలయ అధికారులను కలిసి రూ.1,01,116లను విరాళంగా దేవస్థానానికి అందజేశారు. దాతకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం, వేదపండితులచే వేదా శీర్వచనం కల్పించి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.


పరీక్షలు నిర్వహిస్తున్న రమేష్ హాస్పటల్ వైద్య సిబ్బంది

ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు

ప్రజాశక్తి - మైలవరం :

మైలవరం పంచాయతీ ఆధ్వర్యంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వారి సౌజన్యంతో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 110 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్థానిక సాయి మౌనిక గ్యాస్ కంపెనీ రోడ్డులోని ఆస్టర్ రమేష్ హాస్పటల్‌లో జరిగిన ఈ వైద్య శిబిరంలో విజయవాడకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయినాథ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హర్ష పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. హృద్రోగ సమస్యలతో బాధపడేవారు క్రమం తప్పకుండా వైద్యుల సూచనల ప్రకారం మందులు వేసుకోవాలని, ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి ఎండి రఫీ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల కోసం ప్రత్యేకంగా ఆస్టర్ రమేష్ ఆసుపత్రి వారిని సంప్రదించి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి గుండె, నరాలకు సంబంధించిన వైద్య పరీక్షలు కార్మికులకు చేయించినట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన ఆసుపత్రి వారికి రఫీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

వీధి కుక్కలతో అగచాట్లు





ప్రజాశక్తి-గన్నవరం : నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను హడలెత్తిస్తున్నాయి. శ్రీనగర్ కాలనీ, గౌడ పేట, కొత్తపేట, ముస్లింపేట, దళితవాడ లో కుక్కల బెడద తీవ్రమవడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రిళ్లు ఒంటరిగా, వాహనాలపై వెళ్లే వారిపై విరుచుకుపడుతున్నాయి. కొత్తవారి మాట అలా ఉంచితే కాలనీ వారు వచ్చినా తరుముతూ కరుస్తున్నాయి. ఇక కొత్తవారి పరిస్థితి చెప్పనవసరం లేదు. ఒక్కసారి గుంపుగా చేరి కాటు వేస్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అంతేకాకుండా కొందరు యజమానులు రాత్రివేళల్లో పెంపుడు కుక్కలను వీధుల్లో వదిలేయడంతో అవి కనబడిన ప్రతి ఒక్కరిపై దాడికి దిగుతున్నాయి. బుద్దవరం రోడ్డు, దావాజ్జి గూడెం రోడ్డు, కొత్తపేట, దళితవాడ, గౌడ పేట, చెంచుల కాలనీ ఏరియాలో వాహనదారులపై దాడిచేసి కరుస్తున్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కుక్కలు కరవడంతో పిల్లలు, పెద్దలు చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా దావాజీగూడెం, ముస్తాబాద్ అల్లాపురం, కేసరపల్లి, తెంపల్లి, సూరంపల్లి గ్రామాల్లో ఏ వీధిలో చూసినా కుక్కలే కనిపిస్తున్నాయి. వాటిని అదుపు చేయడానికి అధికారులు ముందుకు రావడం లేదు. జనం మీద దాడులు చేస్తున్నాయి. కుక్కకాటుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తిస్థాయిలో మందు అందుబాటులోకి లేకపోవడంతో జనాలు ప్రైవేట్ ఆసుపత్రుల వద్దకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. విచిత్రం ఏమంటే కోతులను పట్టిస్తున్న అధికారులు కుక్కలను వదిలేయడం గమనార్హం. అధికారులు తక్షణమే కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కుక్కలను చంపేందుకు మాకు ఎలాంటి అధికారం లేదని పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు. అయితే వాటిని పట్టించి దూరంగా అటవీ ప్రాంతాల్లో వదిలితే చాలావరకు కుక్కల బెడద నియంత్రణ చేయవచ్చని ప్రజలు అంటున్నారు. ఆడ కుక్కలకు ఆపరేషన్ చేసి వదిలేసిన కొంతవరకు బెటర్ అవుతుందని అంటున్నారు.ఆడ కుక్కలకు ఆపరేషన్ చేసి వదిలేసిన కొంతవరకు బెటర్ అవుతుందని అంటున్నారు. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు. ఆడ కుక్కలకు ఆపరేషన్ చేసి వదిలేసిన కొంతవరకు బెటర్ అవుతుందని అంటున్నారు. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని దేవరకోట రైతు భరోసా కేంద్రం వద్ద 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు పంపిణీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి కె.మురళీకష్ణ మాట్లాడుతూ భూసారం మెరుగుపర్చుకోవటానికి పచ్చిరొట్ట ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయని, నేల గుల్లగా మారి నీరు ఇంకే గుణం పెరుగుతుందని తెలిపారు. నేలలో ఉపయోగ కరమైన సూక్ష్మ జీవుల వద్ధి జరుగుతుందని, రసాయనిక ఎరువుల వాడకంను తగ్గించుకోవటానికి పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగపడతాయని తెలిపారు. వ్యవసాయ శాఖ రైతులకు 50 శాతం రాయితీపై జీలుగ, పిల్లి పెసర, జనుము విత్తనాలను మండలంలో 13 రైతు భరోసా కేంద్రాల ద్వారా అందజేయటానికి గానూ ఇప్పటికే 229.86 క్వింటాళ్లు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఒక రైతుకు గరిష్టంగా ఐదు ఎకరాలు వరకు మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని, కావాల్సిన రైతులు ఆధార్ కార్డు నకలుతో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు. జీలుగ పూర్తి ధర రూ.88లు కాగా, రాయితీపోనూ రూ.44లకు, జనుము రూ.88లు కాగా, రూ.44లకు, పిల్లి పెసర రూ.134లు కాగా రాయితీపోనూ రూ.67లకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకోట, దాలిపర్రు గ్రామాల రైతులు, విఏఏ సత్యదేవ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి గోతులమయం

ప్రజాశక్తి-గన్నవరం : ఆగిరిపల్లి..గన్నవరం మార్గంలో నిత్యం వందల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రబ్బీస్‌లారీల అధిక లోడుతో రోడ్డంతా గుంతలు పడి, ఎత్తుపల్లంగా మారింది. దూరం నుంచి చూస్తే చిన్న గుంతనుకొని వేగంగా వచ్చే వాహనచోదకులు దగ్గరకు వచ్చేసరికి ఒక్కసారిగా బ్రేకులు వేస్తున్నారు. దీంతో వెనుక వచ్చే వాహ నాలు ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు. శనివారం కురిసిన భారీ వర్షానికి రోడ్డుపై ఉన్న గోతుల్లో నీరు నిలిచిపోయింది. మధ్యాహ్నం రెండు వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. గొల్లనపల్లి చెరువు సమీపంలో భారీ గుంతలతో చోదకులు నిత్యం అవస్థలు పడుతున్నారు. చిక్కవరం రోడ్డు ఎంట్రెన్స్ లోను అదే పరిస్థితి.



రోడ్డుపై గోతుల్లో నిలిచిన వర్షం నీరు

గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌లో జాబ్ ఎచీవర్స్ డే



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ లో జాబ్ ఎచీవర్స్ డే శనివారం నిర్వహించారు. ప్రాంగణ నియామకలలో ఎంపికైన విద్యార్థులకు జాబ్ ఎచీవర్స్ డే సందర్భంగా విద్యార్థులకు ఆఫర్ లెటర్ ను నియామక పత్రాలను సర్టిఫికెట్స్ ముఖ్య అతిథి ఎమ్. రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. రత్నం మోటార్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు రత్నం కాస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మొవ్వా. రామకష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులన ఉద్దేశించి మాట్లాడుతూ తాను కూడా డిప్లమో విద్యార్థినినని, సాధారణ రైతు వారి కుటుంబం నుంచి వచ్చి కేవలం 350 రూపాయలు వోచర్ పేమెంట్ తో జీవితం స్టార్ట్ చేసి నేడు మంచి టర్నోవర్ తన కంపెనీల ద్వారా పొందుతున్నారన్నారు. మన చుట్టుపక్కల ఉన్న చిన్న చిన్న సమస్యలను అవగాహనతో అర్థం చేసుకుని, మనం నేర్చుకున్న విద్యాబుద్ధులతో వాటిని అధిగమించడానికి చేసే చిన్న చిన్న ప్రయత్నాలే మనల్ని ఉన్నత శిఖరాలకు చేరవేస్తాయని వివరించారు. ప్రతి సాంకేతిక విద్యార్థి కనీసం రెండు మూడు సంవత్సరాలు ఏదో ఒక కంపెనీలో ఉద్యోగిగా బాధ్యతలు నిర్వహిస్తే అందులో ఉన్న సాధకబాధకాలు ఒక వ్యక్తిని మంచి ఉద్యోగిగా, మంచి ఉద్యోగాలు కల్పించే వ్యాపారవేత్తగా తీర్చిదిద్దుతాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వివిధ జాతీయ, బహుళ జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన 405 మంది విద్యార్థులకు గరిష్టంగా 8.6 లక్షలు, కనిష్టంగా 1. 4 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగ నియామక పత్రాలను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మేటర్ ఎన్ ఎస్ ఎస్ వి రామాంజనేయులు , ప్రిన్సిపల్ ఎన్ . రాజశేఖర్ , అకాడమిక్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ జీవివి సత్యనారాయణ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎమ్ . వినయ్ విభాగాధిపతులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు ప్రణాళిక అవసరం

- ఐఎఫ్ఎస్ 74వ ర్యాంకర్ కృష్ణచైతన్య

ప్రజాశక్తి-గన్నవరం : ఎంత సమయం చదివామన్నది కాదు, ఎంత ప్రణాళికాబద్ధంగా చదివామన్నదే ముఖ్యమని రంగన్నగూడెం చెందిన అఖిలభారత ఫారెస్ట్ సర్వీస్ 74వ ర్యాంకు హెూల్డరు తుమ్మల కష్ణచైతన్య అన్నారు. రంగన్నగూడెంలోని కమ్యునిటీ హాల్ నందు శనివారం రంగన్నగూడెం నుంచి సివిల్స్ పరీక్షలలో 2023లో జరిగిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ విభాగంలో 74వ జాతీయ ర్యాంకు సాధించినందుకు రంగన్నగూడెం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో తుమ్మల కష్ణచైతన్య-లక్ష్మీశ్రీలేఖ దంపతులకు పౌర సన్మానం చేసి అభినందన సభ నిర్వహించారు.ఈ సంద ర్భంగా తుమ్మల కష్ణచైతన్య మాట్లాడుతూ నేర్చుకోవాలనే కసి మనలో ఉంటే మంచి మనసుతో నేర్పించడానికి అనుభవజ్ఞులు, నిపుణులు, సీనియర్ సివిల్ ర్యాంకర్స్ చాలామంది ఉన్నారని, తన తల్లిదండ్రులు, భార్య ఇచ్చిన ప్రోత్సాహంతోనే నిరాశ చెందకుండా నాలుగో ప్రయత్నంలో ఈ 74వ ర్యాంక్ సాధించానన్నారు., లక్ష్యం చేరినప్పుడు మనం పొందే గౌరవం, హెూదా తరచూ ఊహించుకుంటే మనకు మనమే స్ఫూర్తి పొందుతామన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, ఆర్.ఆర్.డి.ఎస్ కార్యదర్శి ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్, మండల టిడిపి నాయకులు మందాడి రవీంద్ర, కొమ్మారెడ్డి రాజేష్, తుమ్మల ఉదయ్, లింగం నవీన్, ఆర్.ఆర్.డి.ఎస్ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చైతన్యను సన్మానిస్తున్న గ్రామస్తులు

కూరగాయల ధరలకు రెక్కలు



ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మార్కెట్లో కూరగాయల ధరలు మళ్లీ పెరుగు తున్నాయి. నెల రోజుల్లో వీటి ధరలు ఒకటికి రెండు రెట్లు ఎరిగాయని జనాలు చెబుతున్నారు. కొన్ని రకాల రేట్లు వింటేనేభయం వేస్తోంది. ఇలాగైతే జీవనం కష్టమని మహిళ లు అంటున్నారు. కూరలు వందలేని వారు వచ్చుడి మెతుకులతో సరిపెట్టుకోవాల్సిందే.. కొన్ని రకాల కూరగాయల రేట్లు వింటే భయం వేస్తోందని మహిళలు చె బుతున్నారు. ఈ రేట్లతో సామాన్యులు బతకడం కష్టమనే వాదన వినిపిస్తోంది. రేట్లు వరిశీలిస్తే.. వంకాయ కిలో రూ.50, బీరకాయ కిలో రూ.60, క్యారెట్ కిలో రూ.100, దోసకాయ కిలో 40, టమాట కిలో రూ.50, బెండకాయలు కిలో 60, కాకర కాయ కిలో 50, సొరకాయ రూ.30, బంగాళ దుంప రూ.50 ఈ విధంగా పెరిగిన రేట్లకు కూరగాయలు విక్రయిస్తున్నారు. ఒకేసారి అధికంగా రేట్లు పెరగడంతో వ్యాపారాలు తగ్గాయని వ్యాపారులు తెలిపారు. వానలకు తడిసి కూరగాయలు కుళ్లి పోతుండటంతో ఆర్థికంగా నష్టం వస్తుందని చెప్పారు. విజయవాడ మార్కెట్లోనే ధరలుబాగా పెరగడంతో గన్నవరంలో పెంచి అమ్మాల్సి వస్తుందని చెప్పారు.

పరీక్షకు వంద మంది హాజరు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పదవ తరగతి సప్లమెంటరీ పరీక్ష లలో రెండవ రోజు శనివారం సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు కృష్ణా జిల్లాలో 100 మంది (11.35) శాతం ,మంది హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా తెలిపారు. మొత్తం 881 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా వంద మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. 781 (88.65) శాతం విద్యార్థులు గైర్హాజరు అయ్యారన్నారు. ప్లేయింగ్ స్క్వాడ్ పది, అసిస్టెంట్ కమిషనర్ 2 సెంటర్లు తనిఖీ చేసినట్లు తెలిపారు ఏటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న సిఐ కిషోర్‌బాబు

రొయ్యూరులో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : పమిడిముక్కల సీఐ యం.కిషోర్ బాబు, ఆధ్వర్యం లో తోట్ల వల్లూరు ఎస్సై విశ్వనాథ్ , పమిడిముక్కల ఎస్సై కె. శ్రీనివాస్, పెదపారుపూడి ఎస్సై జి.రాజు , పమిడిముక్కల సర్కిల్ పోలీస్ సిబ్బందితో కలిసి, మండలంలో సమస్యాత్మక గ్రామమైన రొయ్యూరు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వించారు. సమస్యాత్మక ప్రదేశాలు, అనుమానిత ప్రదేశాల్లో, అనుమానిత వ్యక్తులను ముమ్మర తనిఖీలు నిర్వహించారు .సరైన పత్రాలు లేని 27 ద్విచక్ర వాహనాలు, ఒక ట్రాక్టర్ ఇంజన్ స్వాధీనం చేసుకున్నారు. గ్రామ ప్రజలతో ముచ్చటించి ఎన్నికలు అనంతరం గ్రామాలలో అల్లర్లు, గొడవలు జరగకుండా చూడాలన్నారు. గ్రామాలలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై, మారణాయుధాలు బాణాసంచా అక్రమ నిల్వలు ఉంచిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయం వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర గ్రంథాలయ సంచాలకుల వారి ఆదేశానుసారం పట్టణంలోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో శనివారం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులచే పుస్తక పఠనం, వార్తా పత్రికలు చదివించారు. తదుపరి వినోదబాబు చే ఇంగ్లీష్ గ్రామర్‌లో పార్ట్ ఆఫ్ స్పీచ్ నేర్పించారు. నిర్మల కుమారి బేసిక్స్ మాథ్స్ సంఖ్యాశాస్త్రంలో అవగాహన కల్పించారు. విద్యార్థులతో డాన్స్ వేయించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆలేటి ప్రభ, సిబ్బంది శ్యామల, రమేష్, సత్యవతి పాల్గొన్నారు. **విజయవాడ :** వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల్లో భాగంగా సత్య నారాయణ పురం చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయంలో శనివారం విద్యార్థులచే పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, నీతి కథలు చదివించి చెప్పించారు. తదుపరి రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ టి.సుబ్బన్న గణితంలో సులభతర మెళుకువల్లో శిక్షణ ఇచ్చారు. రిటైర్డ్ లెక్చరర్ బి.సావిత్రి, కె.కనక దుర్గా దేవి తెలుగు పద్యాలు, శ్లోకాల్లో శిక్షణ ఇచ్చారు. సమాజ సేవకురాలు టి.అన్నపూర్ణ తెలుగు శుభాషితాల్లో శిక్షణ ఇచ్చారు. టీచర్ కె. కనక దుర్గా దేవి పోలీసు వ్యవస్థ రెడ్, గ్రీన్ సిగ్నల్స్, రోడ్లు, నడక, వాహనాల రవాణా నియంత్రణ పద్దతుల గురించి చిన్నారులకు శిక్షణ ఇచ్చారు. రిటైర్డ్ లెక్చరర్ బి.సావిత్రి సమ్మర్ క్యాంప్‌లో భాగంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న గ్రంథాలయ పాఠకులకు కూడా తెలుగు భాష ప్రాముఖ్యత వివరిస్తూ దేశభాషలందు తెలుగు లెస్స గురించి అర్థం వివరించి, తెలుగు భాషలో డిక్టేషన్ చెప్పారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ గ్రంథాలయాలు-ఉపయోగలు గురించి తెలిపారు. గ్రంథాలయాలు -ఉపయోగాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. **మైలవరం :** స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం విద్యార్థులు పుస్తక పఠనం చేయించారు. పుస్తక సమీక్షలు చేసి నీతి కథలు చెప్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు టి.సురేష్‌బాబు మాట్లాడుతూ కథలు మంచి చెడు, లోక నీతిని తెలియజేస్తాయని ఖాళీ సమయంలో ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **గంపలగూడెం :** విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు పలు రకాలుగా, ప్రయత్నిస్తున్నట్లు గ్రంథాలయ శాఖల అధికారులు తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పెనుగొలను, గంపలగూడెం శాఖలలో విద్యార్థులకు వత్తి నైపుణ్యమైన అంశాలను వివరిస్తున్నట్లు చెప్పారు. శనివారం నాడు విద్యార్థులకు క్రాఫ్ట్ పనులు నేర్పించినట్లు చెప్పారు.

తిరువూరు : తిరువూరు, ప్రథమశ్రేణి గ్రంథాలయంలో లైబ్రేరియన్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతుల్లో శనివారం విద్యార్థులకు పుస్తకాలు చదవ టం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. పుస్తకాలు చదివించి పుస్తకసమీక్ష నిర్వహించారు. విద్యార్థులచే రౌండ్ ది బాల్ గేమ్, చెస్ తదితర పోటీలను కూడా నిర్వహించామని లైబ్రేరియన్ తెలిపారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో పదో వార్డు పరిధిలో మున్సుబు గారి వీధిలో కొద్ది రోజులుగా ఆ వీధి నివాసి తులు ఎదుర్కొం టున్న డ్రెనేజీ సమస్యను ఆ వార్డు కౌన్సిలర్ కన్నె బోయిన రామలక్ష్మి చొరవ తీసుకుని పరిష్కరిం చారు. డ్రైనే జ్‌లో మురుగునీరు బయటకు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో ఆ రోడ్డు, ఆ వీధిలో నుంచి మురుగు చెరువు వైపుకి వెళ్లే తూము పూడిపోవటం, రెండు రోజులుగా కురుస్తున్న వర్షం వల్ల సమస్య జటిలంగా మారింది. మురుగునీరు వర్షపు నీరుతో కలిసి ఇళ్లల్లోకి చేరుతుండటం ఆ వీధివాసులు కౌన్సిలర్ రామలక్ష్మి దృష్టికి తీసుకురాగా ఆమె మున్సిపల్ కమిషనర్ సిహెచ్.నాగమల్లేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్‌లతో సంప్రదించారు. యుద్ధ ప్రాతిపదికన జేసిబి ఏర్పాటు చేసి మురుగునీరు పోయేలా చెరువు వైపునకు కచ్చా డ్రైన్ తీయించారు. పూర్తిస్థాయిలో తూముకు అడ్డుపడ్డ మురుగు, చెత్తా చెదారాన్ని యంత్రాలతో తొలగిస్తామని కౌన్సిలర్ రామలక్ష్మి శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు.



డ్రెయినేజీ పనులు చేస్తున్న దృశ్యం

వికలాంగ బాలల అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : దివ్యాంగ బాలల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ అందిస్తున్న పలు సేవలను వినియోగించుకోవాలని మండల సహిత విద్య ఉపాధ్యాయురాలు డి.ఉదయలక్ష్మి కోరారు. మే ఒకటిన ప్రారంభమైన ఈ వికలాంగ బాలల గుర్తింపు కార్యక్రమం జూన్ 9 వరకు మండలంలో కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఈ సర్వేలో గుర్తించబడిన దివ్యాంగ బాలబాలికలను స్థానికంగా ఉన్న పాఠశాలలో గాని లేదా భవిత సెంటర్‌లో చేర్పించినట్లు తెలిపారు. ఈ సెంటర్‌లో పిల్లల వైఖల్యానికి అనుగుణంగా పలు థెరపీలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పాఠశాలకు హాజరుకాలేని తీవ్ర వైకల్యం ఉన్న బాల బాలికలకు ప్రతి శనివారం ఇంటి వద్దనే అవసరమైన శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. భవిత సెంటర్లకు హాజరయ్యే విద్యార్థులకు రవాణా భత్యం కూడా ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ సర్వే కార్యక్రమాన్ని సహిత విద్య ఉపాధ్యాయురాలు జానకి, అంగన్వాడీ వర్కర్స్, ఏఎన్ఎమ్స్, ఆశ మరియు సచివాలయ సిబ్బంది సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మొక్కలు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ హాఫిజున్నిసా భర్త ఫఠాన్ ఫిరోజ్ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా పట్టణ వైసిపి నాయకులు, కార్యకర్తలు వనం మనం కార్యక్రమంలో పచ్చదనం పరిశుభ్రతకు మొక్కలు అందించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ భావితరాల కొరకు కాలుష్యం నిరోధిం చేందుకు ప్రతి ఒక్కరు పుట్టినరోజు, పెళ్లిరోజు మొక్కలనునాటి భావితరాలను కాలుష్యం కోరాలనుండి కాపాడాలని కోరారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు, జెఅర్‌సి విద్యాసంస్థ, డాల్ మిల్లస్ అసోసియషన్ నేత యాపియన్ ఆప్పన ఉదయ భాస్కర్ మనవడు చిరంజీవి రుథీర్ పుట్టిన రోజు సంర్భంగా శనివారం గోల్డ్ షాప్ సెంటర్‌లో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా ఆప్పన ఉదయభాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షురాలు వాసా నాగమణి, జిల్లా ట్రజర్ కొత్త మసు రామారావు, మండల సంఘం అధ్యక్షులు తుమ్మే పల్లి చిన్న, ఎన్టీఆర్ జిల్లా మీడియా కమిటీ చైర్మన్ కె సోమేశ్వరరావు, మాజీ శివాలయం చైర్మన్ కొంకిమల్ల హనుమంతరావు.తదితరలు పాల్గొన్నారు.

దేవస్థానానికి విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి ఖమ్మం జిల్లా బోనకల్ మండలం లక్ష్మీపురం కత్తి రాధాకృష్ణ, ఇందిర రూ.10116/- రూపాయలు విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదాన విరాళాల ద్వారా రూ.35,220లు ఆదాయం చేకూరిందని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి సి.జయప్రకాష్ బాబు తెలిపారు.

అనధికార కట్టడాలపై సమీక్ష

ప్రజాశక్తి - జగ్గయ్యపేట:

పట్టణ పురపాలక సంఘ కార్యాల యంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ మల్లేశ్వరరావు వార్డు శానిటేషన్ కార్యదర్శులతో, టౌన్ ప్లానింగ్ కార్యదర్శులతో శనివారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా జగ్గయ్యపేట పట్టణ పరిధిలో గల ప్రధాన, పుర వీధులలో షాపు, ఇంటి ముందు మురుగు కాలువ పారుదలకు వీలు లేకుండా, మున్సిపల్ కార్మికులు మురుగు పూడికలు తీసేందుకు సౌలభ్యం లేకుండా కాలువ మీదుగా శాశ్వతంగా కాంక్రీట్ బండలు, మెట్లు వంటి కట్టడములను గుర్తించి వెంటనే సదరు అనధికారిక కట్టడాలు తొలగించేందుకు యజమానులకు నోటీసులు జారీ చేయాలని, సంబంధిత యజమానులు తొలగించని పక్షంలో ఆంధ్ర ప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం ప్రకారం పురపాలక సంఘం వారు తొలగించి అందుకు అయిన ఖర్చు వసూలు చేస్తామని తెలిపారు.

నోటీసు

IN THE COURT OF THE HON'BLE 12TH ADDITIONAL DISTRICT JUDGE AT: VIJAYAWADA

A.O.P NO. 63/2023

BETWEEN:

M/s. SAKTHI FINANCE LTD, Vijayawada, Rep. by Its Manager Legal, Makke. Rajasekhar ***...Petitioner***

AND

1. M/s. Sri Seetha Ramanjaneya Lorry Supply Office and 2 Others ***...Respondents***

To:

1వ ప్రతివాది: M/s. Sri Seetha Ramanjaneya Lorry Supply Office, Rep. by its Proprietor Kanajam Naga Siva Kumar, S/o. K.R.Mohan Rao, Office at D.No. 40-15/1-7, Brindavan Colony, Labbipet, Vijayawada, Krishna District (Vijayawada PJCJ)

2వ ప్రతివాది: Kanajam Naga Siva Kumar, S/o. K.R.Mohan Rao, D.No:40-15/1-7, Brindavan Colony, Labbipet, Vijayawada, Krishna District. (Vijayawada PJCJ)

3వ ప్రతివాది: Kanajam Venkateswari, W/o. Kanajam Naga Siva Kumar, D.No:40-15/1-7, Brindavan Colony, Labbipet, Vijayawada, Krishna District. (Vijayawada PJCJ)

పై నంబర్ గల A.O.P. లో ప్రతివాదులు 1, 2 అయిన మీకు పలుమార్లు నోటీసు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు మీకు నోటీసు అందచేయు నిమిత్తం ఈ పేపర్ ప్రకటన ద్వారా **ది. 21-06-2024** కు వాయిదాగా నిర్ణయించారని ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయటమైనది. కావున ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేక మీ న్యాయవాది ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపుకొనవలయును. లేని యెడల శ్రీ కోర్టు వారు పై నంబర్ గల A.O.P. ను మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది: 21-06-2024

దాసరి రాజశేఖర్, న్యాయవాది
విజయవాడ, సెల్: 9440579897

నోటీసు

IN THE COURT OF THE HON'BLE 12TH ADDITIONAL DISTRICT JUDGE AT: VIJAYAWADA

A.O.P NO.64/2023

BETWEEN:

M/s. SAKTHI FINANCE LTD, Vijayawada, Rep. by Its Manager Legal, Makke. Rajasekhar ***...Petitioner***

AND

1. Kanajam Naga Siva Kumar and another ***...Respondents***

To:

1వ ప్రతివాది: Kanajam Naga Siva Kumar, S/o. K.R, Mohan Rao, D.No:40-15/1-7, Brindavan Colony, Labbipet, Vijayawada, Krishna District. (Vijayawada PJCJ)

2వ ప్రతివాది: Kanajam Venkateswari, W/o. Kanajam Naga Siva Kumar, D.No: 40-15/1-7, Brindavan Colony, Labbipet, Vijayawada, Krishna District. (Vijayawada PJCJ)

పై నంబర్ గల A.O.P. లో ప్రతివాదులు 1, 2 అయిన మీకు పలుమార్లు నోటీసు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు మీకు నోటీసు అందచేయు నిమిత్తం ఈ పేపర్ ప్రకటన ద్వారా **ది. 21-06-2024** కు వాయిదాగా నిర్ణయించారని ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయటమైనది. కావున ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేక మీ న్యాయవాది ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపుకొనవలయును. లేని యెడల శ్రీ కోర్టు వారు పై నంబర్ గల A.O.P. ను మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది: 21-06-2024

దాసరి రాజశేఖర్, న్యాయవాది
విజయవాడ, సెల్: 9440579897

నోటీసు

IN THE COURT OF THE HON'BLE 12TH ADDITIONAL DISTRICT JUDGE AT: VIJAYAWADA

A.O.P NO.59/2023

BETWEEN:

M/s. SAKTHI FINANCE LTD, Vijayawada, Rep. by Its Manager Legal, Makke. Rajasekhar ***...Petitioner***

AND

1. Kanajam Naga Siva Kumar and another ***...Respondents***

To:

1వ ప్రతివాది: Kanajam Naga Siva Kumar, S/o. K.R, Mohan Rao, D.No:40-15/1-7, Brindavan Colony, Labbipet, Vijayawada, Krishna District. (Vijayawada PJCJ)

2వ ప్రతివాది: Kanajam Venkateswari, W/o. Kanajam Naga Siva Kumar, D.No:40-15/1-7, Brindavan Colony, Labbipet, Vijayawada, Krishna District. (Vijayawada PJCJ)

పై నంబర్ గల A.O.P. లో ప్రతివాదులు 1, 2 అయిన మీకు పలుమార్లు నోటీసు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు మీకు నోటీసు అందచేయు నిమిత్తం ఈ పేపర్ ప్రకటన ద్వారా **ది. 21-06-2024** కు వాయిదాగా నిర్ణయించారని ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయటమైనది. కావున ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేక మీ న్యాయవాది ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపుకొనవలయును. లేని యెడల శ్రీ కోర్టు వారు పై నంబర్ గల A.O.P. ను మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది: 21-06-2024

దాసరి రాజశేఖర్, న్యాయవాది
విజయవాడ, సెల్: 9440579897

నోటీసు

IN THE COURT OF THE HON'BLE 12TH ADDITIONAL DISTRICT JUDGE AT: VIJAYAWADA

A.O.P NO.60/2023

BETWEEN:

M/s. SAKTHI FINANCE LTD, Vijayawada, Rep. by Its Manager Legal, Makke. Rajasekhar ***...Petitioner***

AND

1. M/s. Sri Seetha Ramanjaneya Lorry Supply Office and 2 Others ***...Respondents***

To:

1వ ప్రతివాది: M/s. Sri Seetha Ramanjaneya Lorry Supply Office, Rep. by its Proprietor Kanajam Naga Siva Kumar, S/o. K.R.Mohan Rao, Office at D.No. 40-15/1-7, Brindavan Colony, Labbipet, Vijayawada, Krishna District (Vijayawada PJCJ)

2వ ప్రతివాది: Kanajam Naga Siva Kumar, S/o. K.R.Mohan Rao, D.No:40-15/1-7, Brindavan Colony, Labbipet, Vijayawada, Krishna District. (Vijayawada PJCJ)

3వ ప్రతివాది: Kanajam Venkateswari, W/o. Kanajam Naga Siva Kumar, D.No:40-15/1-7, Brindavan Colony, Labbipet, Vijayawada, Krishna District. (Vijayawada PJCJ)

పై నంబర్ గల A.O.P. లో ప్రతివాదులు అయిన మీకు పలుమార్లు నోటీసు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు మీకు నోటీసు అందచేయు నిమిత్తం ఈ పేపర్ ప్రకటన ద్వారా **ది. 21-06-2024** కు వాయిదాగా నిర్ణయించారని ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయటమైనది. కావున ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేక మీ న్యాయవాది ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపుకొనవలయును. లేని యెడల శ్రీ కోర్టు వారు పై నంబర్ గల A.O.P. ను మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది: 21-06-2024

దాసరి రాజశేఖర్, న్యాయవాది
విజయవాడ, సెల్: 9440579897

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : వచ్చే జూన్ నెల 4వ తేదీన కష్ణా విశ్వవిద్యాలయంలో జరగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు అన్ని విధాలా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి నగరంలోని వారి ఛాంబర్ లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి ఏజెంట్లతో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని అనంతరం 7 నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్లలో ఈవీఎంల ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకే ప్రారంభమవుతుందన్నారు. ఇందుకోసం 14 టేబుళ్ళు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని తొలుత పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం ముందస్తు ఏర్పాట్లు చేసుకున్న తర్వాత వాస్తవ ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సంపూర్ణంగా అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి టేబుల్ కు పోటీ చేస్తున్న అభ్యర్థుల తరఫున కౌంటింగ్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఈనెల 27వ తేదీ సోమవారం కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్ లో ఉన్న పోస్టల్ బ్యాలెట్ లను కష్ణా విశ్వవిద్యాలయానికి అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో తరలించడం జరుగుతుందని, ఆ సమయంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి ఏజెంట్లు తప్పనిసరిగా అందు బాటులో ఉండాలన్నారు. ఈ ప్రక్రియను అంతా వీడియోగ్రఫీ చేయడం జరుగుతుం దన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే చెప్పాలని అంతా పూర్తయ్యాక అభ్యంతరం చెప్పడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు గాని లేదా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని ఎట్టి పరిస్థితులలో అనుమతించేది లేదన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి ప్రతినిధులు వారి అనుచరులకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి గొడవలు గాని దౌర్జన్యాలు హింసకు పాల్పడే విధంగా గాని చేయరాదని వీడియో సందేశం పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి షాహిద్ బాబు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్, పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పంట కాలువల్లో గుర్రపుడెక్క తొలగించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గ పరిధిలోని ప్రధాన మురుగు కాలువలు పంట కాలవల్లో పేరుకుపోయిన నాచు గుర్రపు డెక్క తూటుకాడ లను తొలగించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో చిన్నపాటి వర్షాలు పడితే రోడ్లు మునిగిపోతు న్నాయని దీనికి ప్రధాన కారణం గ్రామపంచాయతీలో పరిధిలో ఉన్న మురుగు కాలువల పూడిక చేయించకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా పంట పొలాల పక్కన ఉన్న మురుగు కాలువలు పూడిపోవడం వలన పంట పొలాలు మునిగిపోతున్నాయన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ అండ్ మెయిన్టెనెన్స్ కింద వంటకాలువలు మురుగు కాలువలు పనులు మే నెలలో చేయించవలసిన అవసరం ఉందని, నీటిపారుదల శాఖ అధికారులు ఈ ఏడాది 25 కోట్ల రూపాయల పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి వలన ఆ నిధులు ఆగిపోయని దానివల్ల కాలువలు పూడికలు తీయించలేని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారన్నారు. ముఖ్యంగా మేజర్ డ్రైన్లు మీడియం డ్రైన్లు మైనర్ డ్రైన్లు ఎక్కువగా పూడిపోయి ఉన్నాయన్నారు. దీనివల్ల తీర ప్రాంతంలో ఉన్న ఫలాలు ఎక్కువగా మునిగిపోతున్నాయని, పంట పొలాల్లో నీరు కూడా బయటికి రాని పరిస్థితి ఏర్పడడం వల్ల పైరులు దెబ్బతిని తిరిగి వేసుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నారు. అందువల్ల మరో 15 రోజుల్లో సాగునీరు కూడా విడుదల చేయవలసి ఉన్నందున తక్షణమే పంట మురుగు కాలువల మరమ్మతులు చేపట్టాలని వేణుగోపాల్ కోరారు.

భవిత కేంద్రాల్లో నమోదు సర్వే

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రత్యేక అవసరాలు గల పిల్లలను సమీప పాఠశాలలో లేదా భవిత కేంద్రానికి తప్పనిసరిగా పంపాలని సమగ్ర శిక్ష, కృష్ణా జిల్లా సహిత విద్య సమన్వయకర్త కె.ఏడు కొండలు అన్నారు. 18 సంవత్సరాల వికలాంగ విద్యార్థులు (ప్రత్యేక అవసరాలు గల పిల్లల) గుర్తింపు, నమోదు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సర్వే పర్యవేక్షణలో భాగంగా శనివారం గుడ్లవ ల్లేరులో ఐఈఆర్పీల సర్వే ను పరిశీలించి ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను సాధారణ పిల్లలతో కలిపి కూర్చో బెట్టడం ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లల మేధో వికాసంలో అభివద్ధి కనబడుతుందన్నారు. కావున తల్లిదండ్రులు వికలాంగ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు లేదా భవిత కేంద్రానికి పంపాలన్నారు.

వెట్ గ్రైండర్ బహూకరణ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణంలోని పాటిమీద జగన్నాధపురంలో వేంచేసి ఉన్న శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదానానికి వెట్ గ్రైండర్ని ధనియాల పేటకు చెందిన భక్తురాలు తాడి జ్ఞానేశ్వరి దేవి వారి కుటుంబ సభ్యులు ధనలక్ష్మి, అజయ్ బాబు, ఏడుకొండలు బహూకరించారు. శనివారం దేవస్థాన ఈవో నటరాజన్ షణ్ముగం, పాలకమండలి అధ్యక్షులు డొక్కు రాంబాబు సభ్యులు వంగపండు బ్రహ్మాజీ, దొండపాటి కష్ణారావు, నాగేంద్ర అంకెం ధనలక్ష్మి, తాడిపర్తి సునిత సమక్షంలో గ్రైండర్ను అందించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ అప్పల చారి దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి పటాన్ని, వస్త్రాన్ని బహుకరించారు. అదేవిధంగా ఈ నిత్యాన్నదాన పథకానికి గత కొంత కాలంగా కూరగాయలు ఇతర నిత్యావసర సరుకుల్ని అందిస్తున్న దాత బడబళ్ల హరి, శ్రీదేవి దంపతులను వారి కుమారుడు భాస్కర రావులను పాలకమండలి తరపున ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.



వెట్గ్రైండర్ అందిస్తున్న దృశ్యం

రూ. 1.5 కోట్లకు కుచ్చుటోపీ

- నమ్మించి మోసం చేసిన మహిళ
- న్యాయం చేయాలని బాధితుల వినతి

ప్రజాశక్తి - గుడివాడ : ఆర్థిక అవసరాలను ఎరగా చూపి వారికి రుణాలు ఇప్పించి అందులో కొంత చేబదులుగా తీసుకొని ఓ మహిళ పరారైన ఘటన గుడివాడలో వెలుగు చూసింది. ఈ ఘటనలో సుమారు రూ.1.5 కోట్ల వరకు మాయలేడి కాజేసినట్లు సమాచారం. బాధితుల వివరాల ప్రకారం.. గుడివాడ మండలం మల్లాయపాలెం గ్రామ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలో లీలావతి అనే మహిళ నివాసం ఉంటోంది. పలు ప్రైవేటు బ్యాంకుల సిబ్బందితో మాట్లాడి పలువురికి రుణా లను ఇప్పించింది. మైక్రో ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతోనూ ఆమెకు మంచి పరిచయాలున్నాయి. ఈ నేపథ్యంలో మైక్రో ఫైనాన్స్ సంస్థల్లో రుణాల కోసం పలు గ్రూపులను తయారు చేసింది. మంజూరయ్యే రుణంలో కొంత సొమ్ము తనకు ఇస్తే తిరిగి ఇచ్చేస్తానంటూ పలువురికి మాయమాటలు చెప్పి నమ్మబలికింది. అలా మెల్లగా వారి సొమ్ములు కాజేయడం ప్రారంభించింది. సుమారు 60కి పైగా గ్రూపులను ప్రారంభించి వాటిలోని సభ్యుల నుంచి రూ.1.5 కోట్ల వరకు తీసుకొని తిరిగి ఇవ్వలేదు. చాలా మందికి చెందిన బంగారు ఆభరణాలు సైతం తాకట్టు పెట్టి విడిపించలేదని వారు వాపో తున్నారు. తమ డబ్బుల గురించి అడిగితే బ్యాంకులకు కడతానని చెప్పిందని, కానీ కట్టలేదన్నారు. దీంతో బ్యాంకు సిబ్బంది తమ ఇళ్లకు వచ్చి గొడవ చేస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 60 మందికి పైగా బాధితులు ఆమెకు డబ్బులు ఇచ్చారు. ఈ వ్యవహారంలో లీలావతి కుమార్తె, కుమారుడు కూడా ఉన్నారు. లీలావతి ఇక్కడి నుంచి వెళ్లి హైదరాబాద్లోని మియాపూర్లో ఉంటోందని తెలిసి పలువురు అక్కడకు వెళ్లారు. ఆమె ఇంటి వద్ద ఆందోళన చేసినా ఫలితం లేకపోయిందని బాధితులు వాపోతున్నారు. ఒక మైక్రో ఫైనాన్స్ సంస్థ ప్రతినిధికి చెందిన 3 కాసుల చైన్ రూ.65 వేలకు తాకట్టు పెట్టి పరారైం దన్నారు. లీలావతి బాధితులు బాపూజీనగర్, లక్ష్మీనగర్ కాలనీ, చౌదరిపేట, ఆర్టీసీ కాలనీ, టిడ్కో కాలనీ, జగనన్న కాలనీ తదితర ప్రాంతాల్లో బాధితులు ఉన్నారు. దీనిపై తాలూకా ఎస్సై ఎన్. లక్ష్మీనరసింహమూర్తి మాట్లాడుతూ బాధితులు రెండు రోజులుగా లీలావతి అనే మహిళ మోసం చేసిందని తిరుగుతున్నారని, పూర్తి ఆధారాలతో రావాలని వారికి సూచించామన్నారు. వారంతా కలిసి వస్తానన్నారని వారు రాగానే కేసు నమోదు చేస్తామని తెలిపారు.



మోసం చేసిన మహిళ



పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు స్టేషన్కు వచ్చిన బాధితులు

ఎస్‌ఐ -యుకె యూనివర్సిటీ ఫెయిర్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : యుకె ఆధారిత అంతర్జాతీయ విద్యా సలహా సంస్థ, విశ్వసనీయ యుకె విశ్వవిద్యాలయ భాగస్వామి, ఎస్‌ఐ - యుకె ఇండియా విజయవాడలో ఈ నెల 29న యుకె యూనివర్సిటీ ఫెయిర్‌ను నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధి ఎం.కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ ఫెయిర్ నోవాటెల్‌లో జరుగుతుంది అన్నారు.. ఈ సంవత్సరం, 10కి పైగా యుకె విశ్వవిద్యాలయాలైన యూనివర్శిటీ కాలేజ్ లండన్, యూనివర్శిటీ ఆఫ్ సర్రే, యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్, యూనివర్శిటీ ఆఫ్ వాల్వర్‌హాంప్టన్, లండన్ మెట్రోపాలిటన్ యూనివర్శిటీ, నార్తంబ్రియా యూనివర్శిటీ, మరెన్నో యూనివర్సిటీల ప్రతినిధులు రానున్నారనీ ఆయన అన్నారు. యుకెలో అందుబాటులో ఉన్న విభిన్న విద్యా అవకాశాలను అన్వేషించడానికి విద్యార్థులకు ప్రత్యేకమైన అవకాశాన్ని అందించడం ఈ ఫెయిర్ లక్ష్యం అని తెలిపారు. ఈ ఫెయిర్‌కు హాజరైన విద్యార్థులకు స్కాలర్‌షిప్ ప్రొవైడర్‌లు, అడ్మిషన్స్ కన్సల్టెంట్‌లతో చర్చించే అవకాశం ఉంటుంది. అన్నారు.

డ్రైవింగ్ సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటరులో 32 రోజులపాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న 1070వ బ్యాచ్ ట్రైనీలకి ఐలా (ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ, ఆటోనగర్) చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ సర్టిఫికెట్లు అందచేశారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం అంపాపురంలో మోడల్ డ్రైవింగ్ స్కూలు ఆవరణలో శనివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 274 ఎకరాల్లో విస్తరించి లక్షమందికి జీవనోపాధి కల్పిస్తున్న విజయవాడ జవహర్ ఆటోనగర్ నుండి కేంద్రానికి 400 కోట్ల రూపాయల మేర జీఎస్టీ చెల్లింపులు జరుగుతున్నాయని, ఐదేళ్ల కాలంలో గణనీయంగా ఆదాయం తగ్గిందని, ప్రభుత్వ పన్నులవిధానం వల్ల రవాణారంగం నష్టాల్లో ఉందన్నారు. వాహనంపై నియంత్రణ ఉండాలంటే డ్రైవర్లు గంటకు 50 కిలోమీటర్లు మించకుండా పరిమిత వేగంతో వాహనం నడపాలని, సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవాలని దుర్గాప్రసాద్ సూచించారు. ఈ సందర్భంగా మోడల్ డ్రైవింగ్ స్కూలుకు దుర్గాప్రసాద్, రత్నకుమారి దంపతులు వాటర్ ట్యాంకరు బహూకరించారు. రక్తదానం చేసిన ట్రైనీలకు ఐలా కార్యదర్శి అన్నే శివ, ఆటోనగర్ ఎలక్ట్రీషియన్ల సంఘం అధ్యక్షులు డాక్టర్ అబ్దుల్ కలాం, సుంకర రత్నకుమారి ప్రశంసపత్రాలు అందచేశారు. ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుమోతు రాజా అధ్యక్షతన జరిగిన సభలో ఉపాధ్యక్షులు కాజ వెంకటసత్య చలపతిరావు, ప్రధానకార్యదర్శి అల్లాడ వీరవెంకట సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు, కోశాధికారి నాదెళ్ల కష్ణ, ది కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ స్టోర్స్ ఉపాధ్యక్షులు పరుచూరి సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.



డ్రైవింగ్ సర్టిఫికెట్లు అందజేస్తున్న సుంకర దుర్గాప్రసాద్

నగరంలో ప్రజలకు కష్టాలే మిగిలాయి

ఇసుక లేక రోడ్డున పడ్డ కార్మికులు - మరోవైపు పెరిగిన నిరుద్యోగం
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు సింగ్ నగర్ రాజీవ్ నగర్‌లో పర్యటించారు. తమకు మద్దతు తెలిపిన ప్రజలకు ఇంటింటికి వెళ్లి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ముగిశాయని ప్రజలకు కష్టాలు మిగిలాయని అన్నారు. ప్రధాన పార్టీలైన బిజెపి, టిడిపి, వైసిపి ఓట్ల కోసం ఎన్నో నాటకాలు ఆడారన్నారు. కోట్ల రూపాయల ఖర్చు చేసి ఓటర్లను మభ్యపెట్టారన్నారు. ఇసుక రేటు పెరిగి ఇసుక దొరకడం లేదని, కార్మికులకు పని లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. చేతి వత్తుల వారికి పని లేక వ్యాపార అభివృద్ధి జరగక ప్రజలు వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఎన్నికల్లో పంచడానికి డబ్బులున్నాయి కానీ ప్రభుత్వం ద్వారా కార్మికులకు పని చూపించలేక పోవడానికి కారణం తెలియటం లేదన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందని రాష్ట్రంలో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని నగరంలో ఉపాధి పథకం పెట్టాలని కార్మికులను ఆదుకోవాలని అన్నారు. రాజకీయాల్లో హింస గందరగోళం ఏర్పడ్డాయని, కోట్లలో జరుగుతున్న బెట్టింగులతో చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలో కలుషితమైన నీరు వస్తుందని దానిని గురించి పట్టించుకోనే అధికారులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం ప్రజల కోసం పోరాటం చేస్తుందని ప్రజా సమస్యలు తెలుసుకొని వారికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు అధ్యక్షులు కె.దుర్గారావు నాయకులు ఎస్‌కె పేరు, నాగేశ్వరరావు, రాంబాబు, సాంబిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరమ్మతులకు నోచని చెత్త బండ్లు

డివిజన్లలో పర్యటిస్తున్న బాబూరావు చెత్త తొలగింపు బళ్లు పూర్తిగా దెబ్బతినడం గమనించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ చెత్త బండ్లు, వాహనాలు దెబ్బతిన్నాయి, చక్రాలు ఊడిపోతున్నాయి. రేకులు దెబ్బతిన్నాయన్నారు. తొలగించిన చెత్త మళ్లీ రోడ్లపై పడిపోతుందని అన్నారు. కార్మికులు బళ్ళు లాగలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షన్ పథకాల్లో జాతీయస్థాయిలో అనేక అవార్డులు పొందిన నగరపాలక సంస్థ పారిశుధ్య వాహనాలు, బండ్ల రిపేర్లను సైతం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. నగరపాలక సంస్థ అధికారులు దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లినా, పెడచెవిన పెడుతున్నారు. రిపేర్ల భారం పారిశుధ్య కార్మికులపై పడుతుందన్నారు. వేలాది రూపాయలు రిపేర్లు కోసం కార్మికులు ఖర్చు పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మూలబడిన వాహనాలు, దెబ్బతిన్న బళ్ళు గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయించాలని అన్నారు. ఇందుకు నిధులు కేటాయించాలన్నారు. అవసరమైన కొత్త బళ్లు సేకరించాలి. కార్మికులపై భారం లేకుండా చేయాలి. పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగుచేయాలి.


స్థానికులను కలిసిన బాబూరావు

గాయజుద్దీన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - భవానీ పురం ఐజా గ్రూప్ చైర్మన్ గాయజుద్దీన్ (ఐజా) జన్మదిన వేడుకలు శనివారం భవానీపురం లోని ఆయన కార్యాలయంలో ఘనంగా జరిపారు. బంధువులు, సన్నిహితులు మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. పలువురు ముస్లిం పెద్దలు, రాజకీయ నేతలు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా గాయజుద్దీన్ మాట్లాడుతూ ఐజా గ్రూప్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అలాగే ప్రజా సేవ కోసం నిరంతరం కషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు, సన్నిహితులు, ఐజా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆత్మవిశ్వాసం అవసరం

పిబి సిద్ధార్థలో సాంకేతిక సదస్సు ముగింపులో వక్తలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో వ్యవహరిస్తూ పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలని తద్వారా విజయం తథ్యమని హైదరాబాద్‌లోని స్కంద స్కైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు వేమూరి సాయి కిరణ్ పేర్కొన్నారు. పీబి సిద్ధార్థ కళాశాలలోని కంప్యూటర్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు 'సాఫ్ట్‌వేర్ రంగంలో మనుగడ సాధించటం ఎలా' అనే అంశంపై నిర్వహించిన మూడు రోజుల సదస్సు శనివారంతో ముగిసింది. సదస్సులో వక్తలుగా పాల్గొన్న పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. శంకర్ లక్కరాజు, సీనియర్ ప్రోడక్ట్ డైరెక్టర్, బ్లూ యొండెర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం నూతన సాంకేతికను నేర్చుకోవడం ద్వారా అతి కష్టమైన సమస్యలకు సులువుగా పరిష్కరాలను అందించగలమన్నారు. ఉద్యగ నియామకాల్లో తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. శర్మ కాజా, డెలివరీ డైరెక్టర్, క్లీన్ హర్బోర్స్ ఇండియా, హైదరాబాద్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తమ శక్తీ వంచన లేకుండా విద్యని, నూతన సాంకేతికను నేర్చుకోవాలని, పరిశ్రమల్లో అన్ని విభాగాలను అర్థం చేసుకోవాలని తెలిపారు. అప్పుడు మాత్రమే ఉపాధి సాధ్యమని చెప్పారు. టి.కరుణ, డైరెక్టర్, బెక్రాన్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ మాట్లాడుతూ ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో గల ఉపాధి అవకాశాలను విపులంగా వివరించారు. వై.సమరస, వ్యవస్థాపకులు, యలవర్తి సాఫ్ట్వేర్ సోలుషన్స్, హైదరాబాద్ మాట్లాడుతూ, సాఫ్ట్‌వేర్ కంపనీలను ఏ విధంగా స్థాపించవచ్చో అందుకు గల సాధ్యాసాధ్యాలను వివరించారు. షైక్ సనావుల్లా, ప్రాజెక్ట్ మేనేజర్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, హైదరాబాద్ మాట్లాడుతూ, కంప్యూటర్ రంగంలో మార్పులు త్వరితగతిన జరుగుతున్న నేపథ్యంలో మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన సాంకేతికను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ రాజేష్ సి.జంపాల, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టి.ఎస్.రవి కిరణ్, అధ్యాపకులు, పీజీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శంకర్ లక్కరాజు

'కార్పొరేట్' దోపిడీని అరికట్టాలి

పుస్తకాలు, యూనిఫాంల పేరుతో బాదుడు : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి- నందిగామ : ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు వ్యాపారానికి సిద్ధమై పుస్తకాలు, యూనిఫాంల పేరుతో గుంజుతున్నారని ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల పరిధిలో పుస్తకాలు అమ్మకాలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని తెలిపారు. నందిగామ నియోజకవర్గంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యం పుస్తకాలు, ఫీజులు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తోందన్నారు. వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి గుంజుతుందన్నారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లి పోతున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలనే మోజులో నానా అవస్థలు పడి వేలాది రూపాయలు చెల్లిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లితండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకోని కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. అధికశాతం ప్రైవేట్ పాఠశాలలకు ఆటస్థలం కాని కనీస మౌలిక వసతులు గాని లేవన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలపై ఉన్న ప్రేమతో అనుమతులు ఇస్తున్నారు ఇదంతా ఒక ఎత్తుకాగా పుస్తకాలు, యూనిఫాం పేరుతో ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విధంగా దోపిడీ చేయడానికి సిద్ధం అయ్యారని తెలిపారు.



గత సంవత్సరం ప్రభుత్వం ప్రకటించిన పుస్తకాల ధరలు 1వ తరగతికి రూ.280, 2వ తరగతికి రూ.298, 3వ తరగతికి రూ.443, 4వ తరగతికి రూ.466, 5వ తరగతికి రూ.479, 6వ తరగతికి రూ.326, 7వ తరగతికి రూ.414, 8వ తరగతికి రూ.464, 9వ తరగితికి రూ.555, 10వ తరగతికి రూ.648 ప్రకారం అమ్మాలని, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి అధికంగా వసూళ్లు చేస్తున్న కార్పొరేట్ స్కూల్స్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.